సంపుటం 11 సంచిక 261 స్థాపితము 1925 రిజిస్టరు నెం H నం 45

గోలకొండపత్రిక

హైద్రాబాద్ 19-8-1958 మంగళవారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

100892

బొంబాయి అసెంబ్లీలో పెద్దపెట్టున నినాదాలు

బొంబాయి, ఆగస్టు 18

బొంబాయి శాసనసభ 10 వారాల వర్షాకాల సమావేశం నేడు ప్రారంభంకాగానే రాష్ట్రాన్ని వెంటనే విభజించి మహాగుజరాత్, సంయుక్త మహారాష్ట్రాలను ఏర్పాటుచేయాలని కోరుతూ ప్రతిపక్షసభ్యులు పెద్దపెట్టున నినాదాలుచేశారు అహ్మదాబాద్‌లో పోలీసుకాల్పుల్ని నిరసిస్తూ కూడ సభ్యులు నినాదాలు చేశారు. స్పీకర్ శ్రీ ఎస్. ఎం. శీలం తన స్థానాన్ని స్వీకరించగానే శ్రీ ఎస్. ఎం. జోషి ముందుగా లేచి సంయుక్త మహారాష్ట్ర నినాదాలుచేశారు. ఆ తరువాత మహాగుజరాత్ జనతా పరిషత్తు నాయకుడు శ్రీ భూపేంద్రమోడి లేచి మహాగుజరాత్ నినాదాలు చేశారు.

కిర్లోస్కర్ మరియు ఇతర ప్రఖ్యాతివహించిన తయారీలు
ఎలక్ట్రిక్ మోటార్ పంపుసెట్లు, కుటుంబములకు, వ్యవసాయమునకు,
పారిశ్రామిక సంస్థలకు పనికివచ్చు పంపుసెట్లు,
అంగీకరింపబడిన డిస్ట్రిబ్యూటర్లు,
ఉపద్రష్ట & సన్స్,
1. దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6914

వ్యవసాయ ఆదాయంపైకాదు, భూమిపైనే పరిమితినిర్ణయం

ఢిల్లీలో నూన్-నెహ్రూ చర్చలు

పాక్ ప్రధాని లేఖకు తాను జవాబు వ్రాస్తూసూచించానని రాజ్యసభలో ప్రధానివివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఇండో-పాకిస్థాన్ సరిహద్దు దాడుల్ని గురించి పరస్పరం చర్చించుకోడానికి యిటీవలి లేఖలో పాకిస్తాన్ ప్రధాని మాలిక్ ఫిరోజ్ ఖాన్‌నూన్ తన సంసిద్ధతను తెలిపాడనీ, ఢిల్లీలో ఈచర్చలు జరగడానికి తాను సూచిస్తూ జవాబు వ్రాశాననీ, నేడు రాజ్యసభలో ప్రధాని నెహ్రూ ప్రకటించారు.

చర్చలకు ముందుగా ఉభయ ప్రభుత్వాల కార్యదర్శులు సమావేశమైచర్చించడం చాలప్రయోజనకారి కాగలదన్న అభిప్రాయం కూడా నెహ్రూ నూన్‌కు వ్రాసిన లేఖలో వెల్లడించారు. అయినాకార్యదర్శులకన్న ముందుగానే ప్రధానుల సమావేశం జరగాలని నూన్‌కోరిన శావందుకుకూడా సిద్ధమేనని నెహ్రూ వ్రాశారు.

ఇండో-పాకిస్తాన్ సరిహద్దు దాడుల్ని గురించి తనకూ నూన్‌కూ మధ్య జరిగిన పత్రవ్యవహారం వలన యేమీ లాభించలేదని కూడా నెహ్రూ రాజ్యసభలో తెలిపారు. కనుపిస్తున్న సంఘటనలనుబట్టి స్వయంగా తేలే అంశాలను నూన్ అంగీకరించ లేదనీ, తాను నూన్ చెబుతున్న అంశాలు సత్యమని నమ్మలేదనీ నెహ్రూ అన్నారు.

పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి కరాచీలోలేడుగనుక ఆగస్టు23న జరుగాల్సిఉన్న కార్యదర్శుల సమావేశాన్ని వారంరోజులు వాయిదా వేయాల్సిందిగా పాక్ ప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని కోరింది. రెండు రోజుల క్రితమే తూర్పు పాకిస్తాన్-త్రిపురా సరిహద్దుల్ని తెరువ వలసిందిగా తాను ఉత్తర్వువేసినట్లు లండన్‌నుండి నూన్ ప్రధానినెహ్రూకువ్రాశాడు. ప్రధాను లిద్దరి సమావేశం కార్యదర్శుల కన్న ముందుగా అనుకూల స్థలంలో జరగాలని ఆలేఖలో నూన్ సూచించాడు.

ఈలేఖకు నెహ్రూజవాబుపంపారు త్రిపురా సరిహద్దులోని సుర్మా ప్రాంతంలో పాక్ దాడుల్ని గురించి వివరిస్తూ ప్రధాని నెహ్రూ ఎంతశాంతియుత పరిష్కారాన్ని ఇండియా ఆశించినా పాక్ దురాక్రమణకు మాత్రం లొంగవద్దనీ, ప్రాంతాన్ని రక్షించాల్సిందనీ ఉత్తర్వులిచ్చినట్లు తెలిపారు. ఇండియానుండి త్రిపురాకు సరుకుల రవాణాకు సౌకర్యాలు కల్పించాల్సి ఉన్న ఒప్పందాన్ని భగ్నంచేస్తూ పాక్ ప్రభుత్వం త్రిపురా సరిహద్దుల్ని మూసివేసిందనీ సూర్మాప్రాంతంలో కూడా అదే సమయంలో దాడులు జరుపబడినాయనీ ఇవి 6-7 ఆగస్టు తారీఖుల్లో సాగాయనీ నెహ్రూ అన్నారు. ఐనా యీ సరిహద్దు సమస్యలు పెద్ద రాజకీయ సమస్యలుకావని ఆయన పేర్కొన్నారు.

ఈ ఏడు తిండిగింజల దిగుమతి ఏర్పాట్లు

13 లక్షల టన్నుల గోధుమ, 2 లక్షల టన్నుల బియ్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎ ఎం. థోమస్ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ 1958-59 సంవత్సరానికి 12.92 లక్షల టన్నుల గోధుమ, 2.23 లక్షల టన్నుల బియ్యం, 25,000 టన్నుల మొక్కజొన్న దిగుమతి చేసుకోడానికి యింతవరకు ఏర్పాట్లు జరిగినవని అన్నారు.

1958-59 బడ్జెట్‌లో 20 లక్షల టన్నుల గోధుమ, 5.3 లక్షల టన్నుల బియ్యం కొనడానికి అవకాశం కల్పించబడింది. దీనికి రు. 36.12 కోట్ల విదేశీమారకాన్ని చెల్లించాలి.

నగరంలోసభలు, ఊరేగింపుల నిషేధం

పోలీసుకమీషనర్ ఉత్తర్వు వివరాలు

హైద్రాబాద్, ఆగస్టు 18

హైద్రాబాదు సికింద్రాబాదు నగరాల పోలీసు కమీషనర్ దిగువ ప్రకటన చేశారు:-

నగరంలో జరిగే ఊరేగింపులు, ఏ సమయంలో ఎక్కడ ప్రారంభమై, ఏ మార్గంగుండా వెళ్ళేదీ, ఎక్కడ ఏ సమయంలో ఆగిపోయేదీ వివరాలు ముందుగా హైద్రాబాదు, సికిందరాబాదుకమీషనర్‌కు వ్రాతమూలకంగా తెలిశాపరచకుండా జరుగరాదు.

నగరంలో జరిగే సభలు, సమావేశాలు, ఏ సమయంలో, ఎక్కడ సభ ప్రారంభమయ్యేదీ, ఎంత కాలంవరకు సభ జరిగేదీ ముందుగా పోలీసుకమీషనర్‌కువ్రాతపూర్వకంగా తెలియపరచకుండా జరుగరాదు.

పైన 1, 2 క్లాజులలోని సమాచారం, ఊరేగింపు, లేక సభ ప్రారంభించటానికి కనీసం 24 గంటలు ముందుగా కమీషనర్‌కు అందజేయాలి.

ఈ ప్రకటన ప్రకటించబడిన తేదీ నుండి అమల్లోకి వస్తుంది, పెండ్లి విందులు, మరణయాత్రలకూ, ప్రభుత్వ కార్యకలాపాలకు యీ ప్రకటన వర్తించదు.

ఆగస్టు 27వ తేదీ నుండి కార్మికులు కొందరు సమ్మె చేయడానికి సంకల్పించడం పాఠకులకు విదితమే.

రాయలసీమను రక్షించండి

రాష్ట్రపతికి విజ్ఞప్తి

అనంతపురం, ఆగస్టు 18

తుంగభద్రా ఎగువకాలువ, మరికొన్ని యితర ఇరిగేషన్ పథకాలను అమలుజరిపి తరుచు కాటకపరిస్థితులు తలెత్తకుండా రాయలసీమను కాపాడవలసిందిగా అనంతపురం మీదుగా బొంబాయి వెడుతున్న రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌కు దారిలోని స్టేషన్లలో ప్రజలు విజ్ఞప్తిచేశారు.

లారీ ప్రమాదంలో ముగ్గురి మృతి

నెల్లూరు, ఆగస్టు 18

గుడివాడ నుండి నెల్లూరుకు కూలీలను తీసుకొని వెడుతున్న ఒక లారీ యిక్కడికి ఐదుమైళ్ళ దూరంలో గల కావలిలో బోల్తాపడగా ఇద్దరు బాలురతోసహా ముగ్గురు చనిపోవడం మరో 32 మంది గాయపడటం జరిగింది.

అందు పడుగురికి తీవ్రగాయాలైనవి. వారిలో ఇద్దరు స్త్రీలు.

(యు. పి. ఐ)

నల్లగొండ, వరంగల్ జిల్లాలలో కలరాకు 233 గురి మృతి

హైద్రాబాద్, ఆగస్టు 18

నల్లగొండ, వరంగల్ జిల్లాలలో గత మాసం లో కలరా వ్యాపించినప్పటినుండి 233మంది చనిపోయారని నేడు ప్రభుత్వ ప్రకటన ఒకటి తెలియజేస్తున్నది.

ఆరోగ్య శాఖాధికారులు ఆయా ప్రాంతాలలో వైద్య బృందాన్ని పెంచించి పెద్దఎత్తున కలరా నిరోధక ఇంజక్షన్‌లు ఇస్తున్నారు.

అహ్మదాబాద్‌లో కర్ఫ్యూ పొడిగింపు

నగరంలో ప్రశాంతత

అహ్మదాబాద్, ఆగస్టు 18

కాంగ్రెస్ హౌస్ చుట్టూగల ప్రదేశంలో విధించబడిన కర్ఫ్యూ ఆగస్టు 20 వ తేదీ వరకూ పొడిగించబడింది.

కొన్ని పాఠశాలలలో విద్యార్థులు హర్తాల్ చేశారు. ఎల్లిస్ బ్రిడ్జిప్రాంతములో రాళ్ళురువ్వడం మున్నగు కొన్ని సంఘటనలుజరిగినా నేడునగర పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నదని చెప్పవచ్చు

అసెంబ్లీలో భూసంస్కరణల బిల్లును ప్రతిపాదిస్తూ శ్రీ కళా వివరణ

భూమి సమస్యలపై తర్వాలోనే మరికొన్ని బిల్లుల ప్రతిపాదన

తెలంగాణ శాసనాన్నే నిలిపిఉంచాలని మాజీమంత్రి శ్రీఎక్కాటె అభ్యర్థన

హైద్రాబాద్, ఆగస్టు 18

రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు నేడు రాష్ట్ర శాసన సభలో వ్యవసాయ భూమి కమతాలపరిమితి బిల్లును ప్రతిపాదిస్తూ అది వ్యవసాయ ఆదాయాన్ని పరిమితం చేయడానికి ఉద్దేశించబడలేదని అన్నారు, భూమి కమతాలపై గరిష్ఠ పరిమితినే నిర్ణయిస్తుందన్నారు.

బిల్లును జాయింటు సెలక్టు కమిటీకి నివేదించాలనే ప్రతిపాదన తెస్తూ మంత్రి అలా అన్నారు.

32 గురు సభ్యులుండేఈ సెలక్టుకమిటీలో శాసనసభనుండి 24గురు, శాసన మండలినుండి 8మందిఉంటారు సెలక్టు కమిటీకి బిల్లును పంపించే విషయాన్ని నిర్ణయించేముందు సభ ఈబిల్లుపై మూడురోజుల పాటు చర్చ జరుపుతుంది

ఈ బిల్లు ప్రకారం సంవత్సరానికి రు. 5400కు మించిన నికరాదాయం కంటె ఎక్కువవచ్చే భూమిని ఎవరూ ఉంచుకొనకూడదు. ఈ నికరాదాయం మొత్తం ఆదాయంలో సగమని నిర్ణయించబడుతుంది. భవిష్యత్తు కమతాలు ప్రస్తుత కమతాలకు మూడింట రెండులంతులు అనగా ఏటా రు.3600 నికరాదాయం వచ్చేభూమిగా ఉండాలని నిర్ణయించబడింది.

ఈ పరిమితి అన్నివిధాలవ్యవసాయ భూములకూ వర్తిస్తుంది. అయితే 1958 జూన్ 10 నుండి తమ యాజమాన్యంలో ఉన్నభూములకు చక్కెర ఫ్యాక్టరీలను మినహాయిస్తారు. తెలంగాణలో రు 3,600 నికరాదాయం గల భూమిని గరిష్ఠ పరిమితిగా నిర్ణయించే హైద్రాబాద్‌చట్టం రద్దయిపోవడం, రాష్ట్రానికంతకూ ఈ బిల్లు వర్తించడం జరుగుతుంది.

ఈ పరిమితిమత, ధర్మాదాయ, విద్యాసంస్థలకు, ప్రభుత్వం ఆమోదించిన సహకార సంఘాలకు వర్తించదు.

రెవిన్యూమంత్రి ఈ బిల్లును ప్రతిపాదిస్తూ ఆర్థిక సమర్థత సంఘ సంక్షేమం, వ్యక్తిస్వేచ్ఛలకు భంగంకాని విధంగా భూమిసమస్యనుపరిష్కరించాలని ప్రభుత్వం సంకల్పించినదన్నారు.

ప్రస్తుతం భూములు పూర్తిగా వినియోగానికి తీసుకొనిరాబడలేదన్నారు. గైరాజర్ భూస్వాములుపెద్ద పెద్ద భూములున్న రైతులు, చిన్న ఆదాయంగల రైతులు, భూములులేని రైతులు, కూలీలుఅనే ఐదు రకాలుగా వ్యవసాయదారుల్ని విభాగించవచ్చునని మంత్రి అన్నారు. ఆహారోత్పత్తిని అధికం చేయడానికి రైతుల విస్తృత సేద్యం అవసరమన్నారు.

భూమికమతాలబిల్లు సమగ్రమైనది కాదనీ, ఒకే అంశాన్ని గురించిఉన్నదనీమంత్రిఅన్నారు. భూమి సమస్యపై మరికొన్ని బిల్లులు రాగలవని వెల్లడించారు.

అవి: 1. కౌలుదారి బిల్లు 2. వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు ప్రభుత్వ బంజర్ల పంపిణీ విధానం, 4. తెలంగాణలోనిభూములవ్యవహారాల్ని గుర్తించే బిల్లు, 5 భూముల యాజమాన్యం బిల్లు, 6. కమతాలసమీకరణ 7. సహకార సేద్యం, 8. నీటితీరువ, భూమిశిస్తుల ఏకీకరణ, 9. భూదాన్, గ్రామదాన్ భూములకు సంబంధించిన బిల్లు, 10. ఆంధ్రలో, తెలంగాణలో భూమి శిస్తు కోడ్ సమీకరణ బిల్లు.

పెద్ద భూస్వాములు

ఆంధ్ర ప్రాంతంలో 20 ఎకరాలకు మించిన భూమి ఉన్న వారి సంఖ్య 1,9 ,755 అని రెవిన్యూ మంత్రి తెలియజేశారు. వారిదగ్గర ఉన్న మొత్తంభూమి 88,01 894 ఎకరాలు. అందు 14,25,193 ఎకరాలు మాగాణి, 73,79,298 ఎకరాలు మెట్ట ఉన్నది. ఇదిగాక 2,935 మత సంస్థల వద్ద, 3,67,852 ఎకరాలు, 60వాడిజ్య సంస్థలవద్ద 21,846 ఎకరాల భూమి ఉన్నది.

అస్సాంలో 50, పెప్సులో 30, పశ్చిమ బెంగాల్‌లో 25, బంబాయి రాష్ట్రం (హిమాచల్ ప్రదేశ్) లో 30, జమ్ము కాశ్మీర్ లో 23 ఎకరాలభూమి పరిమితిగా నిర్ణయించబడిందని మంత్రి అన్నారు. వ్యవసాయంలో సమర్థత, సాంఘిక న్యాయదృష్ట్యా భూసంస్కరణలు ఉద్దేశించబడినవని మంత్రి అన్నారు. భూములన్నీ కొద్దిమంది చేతిలో ఉండటం అక్రమమన్నారు.

నిర్ణయించబడే పరిమితి వ్యవసాయ ఆదాయంపై నేగాని భూమిపరిమితిపై కాదని కొందరిలోగల దురభిప్రాయాలను ఆయన ఖండించారు. వ్యవసాయ ఆదాయము పైనే పరిమితి ఉండదన్నారు. ప్రతిపాదిత పరిమితి అ మొత్తం ఎంత భూమికి లభిస్తుందనే అంశాన్ని నిర్ణయించడానికే ఉద్దేశించబడిందన్నారు.

తెలంగాణ సంస్కరణలు

తెలంగాణలో భూసంస్కరణల శాసనాన్ని ప్రస్తావించి హైద్రాబాద్ చట్టం ఖమ్మంజిల్లా, వరంగల్ జిల్లాములుగు తాలూకాలో మాత్రమే అమలుజరప బడిందన్నారు. అక్కడ కూడఅదనంగా ఎక్కువభూమి లభించ లేదన్నారు. రాష్ట్రం మొత్తంమీద 5 లక్షల ఎకరాల అదనపుభూమి లభించగలదన్నారు.

ఆ తరువాత జరిగిన చర్చలో ప్రతిపక్ష సభ్యులూ, కాంగ్రెసు సభ్యులూకూడ బిల్లును తీవ్రంగా విమర్శించారు.

ఇతర విధాల ఆదాయాన్ని—ముఖ్యముగా పారిశ్రామిక వేత్తల ఆదాయాన్ని - పరిమితం చేయకుండా ఒక్క భూమిమీద ఆదాయానికేపరిమితిని నిర్ణయించడం అక్రమమని కొందరు సభ్యులు పేర్కొన్నారు.

మాజీ మంత్రి శ్రీకృష్ణగోపాల రావు ఎక్కోటె ఈబిల్లు గైర్ హాజరీ భూస్వామ్యాన్ని రద్దుచేయడం, దున్నేవానికి ప్రభుత్వానికి మధ్య దళారుల్ని తొలగించడం మున్నగు భూసంస్కరణల మూల సూత్రాలనే విస్మరించినదన్నారు. భూసంస్కరణల బిల్లును ప్రవేశపెట్టడంలో జరిగిన జాప్యం ఫలితంగా చాలమంది కౌలుదార్లు బేదఖలీ చేయబడినారని ఆయనన్నారు.

తెలంగాణలోవలెరు 3,600 ఆదాయమువచ్చేభూమినే పరిమితిగాఉంచాలని ఆయన కోరారు.

ఈ బిల్లు ప్రతిపాదించబడినప్పుడు మరో మాజీమంత్రి డా॥ సి. చెన్నారెడ్డి లేచి ఈబిల్లు తెలంగాణకు సంబంధించినది కాబట్టి ప్రాంతీయ కమిటీకి దీనిపై చర్చ జరపే అవకాశ మివ్వాలన్నారు.

(6వ కాలం చూడుడు)

మాజీ జమీందారీ ప్రాంతాల సర్వేపని

1960 నాటికి పూర్తికాగలదని రెవిన్యూమంత్రి: కౌన్సిల్ 6 బిల్లులకు ఆమోదం

హైద్రాబాద్, ఆగస్టు 18

ఆంధ్ర ప్రాంతంలోని మాజీ జమీందారీ ప్రాంతాల సర్వే, సెటిల్ మెంట్ పనులు 1960 నాటికి పూర్తి కాగలవని రెవిన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు నేడు రాష్ట్ర శాసన మండలిలో ప్రకటించారు. ఈలోగా యింకా సర్వే కావలసిన ప్రాంతాలకు తక్కావీ తడితర వ్యవసాయ ఋణ సౌకర్యాల్ని కల్పించాలనే ప్రశ్నను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి అన్నారు.

శాసన సభ ఆమోదించిన మద్రాసు సర్వే మరియు సరిహద్దుల (ఆంధ్ర ప్రదేశ్ విస్తరణ మరియు సవరణ) బిల్లును ప్రతిపాదిస్తూ మంత్రి అలా అన్నారు ఆ మద్రాసు చట్టాన్ని తెలంగాణకు విస్తరింప జేయడానికి ఉద్దేశించ బడిన ఈ బిల్లు ఎక్కువచర్చ లేకుండానే ఆమోదించ బడింది.

సభ త్వరితగతిని ఈ క్రింది ఐదు బిల్లుల్నికూడ ఆమోదించినది: ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజైడ్ చార్టర్ (ఎ పి. సవరణ) బిల్లు ఉస్మానియా విశ్వవిద్యాలయ కౌన్సిల్ మరియు సెనేట్ సభ్యుల సభ్యత్వ కాలాన్ని 9.మాసాలపాటు పొడిగించడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది, మద్రాసు రెవిన్యూ సమన్సస్ (ఎ. పి. విస్తరణ మరియు సవరణ)బిల్లు ఆంధ్ర ప్రదేశ్ విస్తరణ మరియు సవరణ చట్టాల బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనాల విస్తరణబిల్లు ఆంధ్ర కోర్టుఫీజు, సూట్స్ వాల్యుయేషన్ (ఎ పి. రెండో సవరణ) బిల్లు, వీటిని శాసనసభ ఆమోదించినది.

రెవిన్యూ సమన్సస్ బిల్లు వ్యక్తుల్ని పిలవడానికి, డాక్యుమెంట్లు చూపుమని అడగడానికే రెవిన్యూ ఆఫీసర్లకు అధికారాలిస్తుంది, హైద్రాబాద్ చట్టంలోని అంశాల్ని వమ్ము చేసి మద్రాసు చట్టాన్ని తెలంగాణకుకూడ విస్తరింప జేయడానికి ఈ బిల్లు ఉద్దేశించ బడింది.

ఆంధ్ర కోర్టు ఫీజుబిల్లు ప్రధాన చట్టంలోని అంశాలు, పైసల్ని కేంద్రం సూచించినట్లు నయాపైసలకు మార్చడానికి ఉద్దేశించ బడింది.

చట్టాల విస్తరణ బిల్లు ప్రస్తుతం ఆంధ్ర ప్రాంతంలో అమలులోనున్న 15 చట్టాల్ని కొద్దిపాటి మార్పులతో తెలంగాణకు విస్తరింపజేయడానికి ఉద్దేశించ బడింది, ఆ విధంగా విస్తరించబడిన శాసనాలివి: జుడీషియల్ ఆఫీసర్స్ రక్షణచట్టం, జంతువులపట్ల కారిన్య నిరోధచట్టం, జైళ్లచట్టం, ఖయిదీల చట్టం,పోలీసుచట్టం, హిందూ గెయిన్స్ చట్టం, మద్రాస్ పట్టణాల న్యూసెన్స్ చట్టం, మద్రాస్ బార్ స్టల్ స్కూల్స్ చట్టం, మద్రాస్ ట్రాఫిక్ కంట్రోలు చట్టం, మద్రాసు హోంగార్డులచట్టం, మద్రాస్ కలతల నిరోధచట్టం, ఆంధ్ర సినిమాలచట్టం, ఆంధ్ర అభ్యంతరకర ప్రదర్శనలనిషేధచట్టం. ఈవిషయమై సర్వస్తుతం తెలంగాణలో అమలులో ఉన్న చట్టాలు రద్దయినవి.

చర్చ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ మక్దుం మొహియుద్దీన్, శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి (కమ్యూ), శ్రీ పి. శ్రీరామమూర్తి సభ్యులు వాటిపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చడానికిపిలుగా ప్రభుత్వం ఆయా ప్రధానచట్టాల ప్రతుల్ని సరఫరా చేయనందుకు విచారం వెలిబుచ్చారు, రాష్ట్రంలో శాసనాల సమీకరణ సమస్యను పరిశీలించడానికి ఉభయ సభల సభ్యులతో ఒక సంయుక్త సంఘాన్ని నియమించాలని ప్రతిపక్ష నాయకుడు సూచించారు

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావు జోక్యం కలిగించుకొని శాసనాల సమీకరణ ప్రశ్నను మంత్రివర్గ ఉపసంఘం పరిశీలిస్తున్నదని అన్నారు. ప్రతిపక్ష నాయకుని సూచన ఆచరణయోగ్యమయినది కానందున ప్రభుత్వం ఆమోదించలేదని ఆయనన్నారు.

సభ తిరిగి బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశమవుతుంది.

(యు పి.ఐ)

విద్యామంత్రి శ్రీయస్.బి.పి. పట్టాభిరామారావు

ఆగస్టు 22వ తేదీన మధ్యాహ్నం 1-55 గంటలకు ఢిల్లీకి బైలుదేరతారు. మద్రాసు, తిరుమల, గుత్తి, కర్నూలు ప్రాంతాలు కూడా సందర్శించి తిరిగివారు సెప్టెంబరు 2 వ తేదీ రాత్రి 8.09 గంటలకు హైద్రాబాదు వస్తారు.

ఢిల్లీలో నీటి సరఫరా

లోకసభలో విరామ తీర్మానం ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఢిల్లీలో నీటి సరఫరా నిలచిపోయినందుకు ప్రభుత్వముపై అవిశ్వాసాన్ని ప్రకటించాలని కోరే పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ ఎస్. జి. గోరే వాయిదా తీర్మానముపై 3 గంటల చర్చ జరిపిన తరువాత లోకసభ నేడు ప్రతిపాదించింది.

సభలో ఉద్రిక్త వాతావరణాలు జరిగినవి. ప్రభుత్వం బాధ్యతా రహితంగా వ్యవరిస్తున్నదని కొందరు విమర్శించారు. ఆరోగ్యమంత్రి కర్మార్కర్ నీటికొరతను నివారించడానికి ప్రభుత్వం తగు చర్యల్ని గైకొంటున్నదన్నారు. గోరేతీర్మానానికి అనుకూలంగా 46, వ్యతిరేకంగా 161 ఓట్లు వచ్చినవి.

రాజధాని నగరంలో నేటి తాత్రి వరకూ నీటి సరఫరా లేదు. రేపు ఉదయం కొంతసేపు నీరు సరఫరా అవుతాయి. ప్రధాని నెహ్రూ మేయర్ శ్రీమతి అరుణా అసఫలీతో కలసి నేటి సాయంత్రం వజీరాబాద్ పంపింగ్ స్టేషన్‌నుసందర్శించారు.(తొలివార్తలు 2 వ పేజీలో.)

రైల్వేలో సరుకులరవాణా రేట్ల హెచ్చింపు

ఏటా 9.6 కోట్ల అదనపు ఆదాయం ఉండగలదని శ్రీజగజీవనరాం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 18

రైల్వే రవాణారేట్ల విచారణా సంఘం సిఫారుసుల ప్రకారము అక్టోబరు 1 నుండి అమలులోకితేబడే నూతన రైల్వేరవాణా రేట్ల ప్రకారం ఏటా 9.6 కోట్లు అదనపు ఆదాయం ఉండగలదని ఈవేళ ఉభయసభలలో రైల్వేమంత్రి శ్రీ జగజీవనరాం ప్రకటించారు,

ఇప్పుడు జరిగిన రేట్ల హెచ్చింపు సరుకుల రవాణాకు వర్తిస్తుంది.

నూతన రవాణా రేట్ల ప్రకారం ఆహారధాన్యాల రవాణారేట్లు తగ్గించబడినాయి. పండ్లు, కాయగూరలు, కిరోసిన్, ఉప్పు మున్నగువాటి రవాణా రేట్లు పెంచబడలేదు. చేనేత వస్త్రాలు, ఖద్దరు, పుస్తకాల రవాణా పట్లగల ప్రత్యేక సౌకర్యాలు మార్పు చెందలేదు

అక్టోబరునుండి పార్సెల్ రవాణా రేట్ల రివిజన్ జరుగుతుంది. గుడ్సు రేట్లు, పార్సెల్ రేట్లు డిసిమల్ నాణాలలో ప్రకటింపబడుతాయి.

రవాణా రేట్లలో హెచ్చింపు వల్ల రైల్వేలు రవాణా వస్తువులపట్ల అధిక జాగ్రత్తను కూడా తీసుకోవాల్సి ఉంటుందని కమిటీ అన్నది కాని ఆ అధిక జాగ్రత్తలకు సంబంధించకుండానే 96 కోట్ల అదనపు ఆదాయం లెక్కచేశారు— అదనపు జాగ్రత్తలంటే అదనంగా ఇవ్వాల్సి వచ్చే నష్ట పరిహారం మున్నగు ఖర్చులు బహుశా రెండు—మూడుకోట్లు ఉండవచ్చునని అనుభవజ్ఞులయిన అధికారులు అంచనా వేశారు—

ఈ కొత్తరేట్లు అమలులోకి వచ్చిన ఏడాదిలోగా అదనపు బాధ్యతలను రైల్వేలు స్వీకరించి అమలుజరపాల్సి ఉంటుందని కమిటీ పేర్కొన్నది. ఈ విషయంలో తగు పరిశీలన జరిగిన పిమ్మట యీ సిఫారుసు అమలునకు బిల్లు తయారు చేయబడుతుందని శ్రీ జగజీవన్ రాం వెల్లడించారు.

రైల్వేల సమర్థవంతమయిన నిర్వహణకై యీ రవాణారేట్లు గరిష్ఠ పరిమితికి పెంచబడినాయనీ యీ ఏమాత్రం పెంపుదల అవసరమైనప్పటికీ పార్సిల్ రేట్లు, ప్రయాణీకులటికెట్లరేట్లు పెంచవలసిందేతప్ప వేరే మార్గం ఉండదనీ కూడా శ్రీ జగజీవన రాం తెలియబరిచారు.

జనరల్ అసెంబ్లీలో ఆర్డర్‌లాల్ ప్రసంగం

న్యూయార్క్, ఆగస్టు 18

ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో నేడు భారత ప్రతినిధి శ్రీ ఆర్డర్ లాల్ ప్రసంగిస్తూ అరబ్ దేశాలు కోరితేనేతప్ప ఆదేశాల సమస్యలలో భారతదేశం జోక్యంకల్పించుకోదని స్పష్టపరిచారు.

"ఆదేశాలతో మా చిరకాల సంబంధాల ఫలితంగా ఆదేశాల సమస్య పట్ల మాకు సానుభూతి ఉంది. కాని లెబనాన్, జోర్డాన్‌లలో విదేశీ సైన్యాలున్నంతకాలం పశ్చిమ ఆసియా సమస్యలు పరిష్కారం కావు" అని ఆయనన్నారు.

(8 కాలం తరువాయి)

అప్పుడు సభకు అధ్యక్షత వహించిన డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండా లక్ష్మణ్ ఈవిషయమై రేపు రూలింగ్ యివ్వబడుతుందన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ పుచ్చల పల్లి సుందరయ్య ఈ బిల్లు చర్చను ప్రారంభిస్తూ ఈ బిల్లు తిరోగమనాన్ని సూచిస్తున్నదనీ, రైతుకు ఎట్టి ప్రయోజనమూ కల్గించలేదనీ అన్నారు. ఎందువల్లనంటే దీనివలన 1 లక్ష ఎకరాలకంటె ఎక్కువ భూమి మిగలదు.

శ్రీ సి. రామస్వామి రెడ్డి (కాం) రైతు పండించిన దానికి సరసధర లభింపజేయకుండాభూమిపైపరిమితిని నిర్ణయించడం అక్రమమన్నారు. శ్రీ బి. వి. శివయ్య (కాం) బిల్లును సమర్థించారు.

కృత్రిమ వర్షం

ఉక్రెయిన్‌లో పరిశోధనలు

మాస్కో, ఆగస్టు 18

ఉక్రెయిన్‌లోగల ఒక వాతావరణ వర్ష పరిశోధనా కేంద్రంలో కృత్రిమ వర్ష పరిశోధనలు జరుగుతున్నాయి సోవియటు శాస్త్రజ్ఞులు కేవలం గట్టి కార్బన్ డై ఆక్సైడ్ నే కాకుండా, కేల్‌సియమ్ క్లోరైడ్, ఫోస్ఫరస్ ఆక్సైడ్, రేడియో ధార్మిక కోబాల్టు ఐసోటోపులు కూడా యిందుకై ఉపయోగిస్తున్నారు. వాతావరణాన్ని జయించినట్లయితే మానవుడు అవాంఛనీయ వృష్టి బాధనుండి బయటపడగలడు.

దక్షిణ ఉక్రెయిన్‌లో వర్షాలు తక్కువ. కాబట్టి ఇప్పుడు పంట కాలువద్వారా వ్యవసాయం, అనావృష్టికి తట్టుకొనే వంటలు పండించడం జరుగుతుంది. కాని భవిష్యత్తులో కృత్రిమ వర్షాలు వృష్టించవచ్చును. ఉక్రెయిన్ మీదినుండి వెళ్ళే మేఘాలలోగల నీటి వంతటనీ వర్షంగా కురిపించగలిగితే దక్షిణ ప్రాంతాలలో అర్ధరాత్రి అయిదారు రెట్లు ఎక్కువ కాగలదని అంచనా వేయబడింది.

నాచునుండి విటమిన్ బి-12 వుత్పత్తి

సాప్రోపెల్ అనే ఒకరకం నాచు నుండి, శరీరంలో రక్తోత్పత్తికి తోడ్పడగల విటమిన్ బి-12 ను తయారుచేసే పద్ధతిని లట్వియన్ శాస్త్రజ్ఞులు కనిపెట్టారు. క్రిమికీటకాదులు, మొక్కలు క్షీణించడంవల్ల నీటిమీద నాచు పరలితే లేక ఒకరకం పదార్థమది. దీనినుండి తయారయ్యే విటమిన్-పొడి క్రిస్టలైన్ విటమిన్ కంటె 100 రెట్లు చవకవుతుంది. ఈ విటమిన్‌ను పశుగ్రాసంలో కలిపితే పశువులూ, కోళ్ళూ రోజుకు నూటికి 10—15 వంతులు ఎక్కువ బరువు పొందగలవు.

సరియైన కైము తెలిపే గడియారం

ఖార్కోవ్‌లో ఒక కొత్త గడియారం తయారు చేయబడింది. ప్రపంచంలో ఖగోళ పరిశోధనాలయాలలో చాలవరకు వుపయోగిస్తున్న బ్రిటిష్ "పింకోనోమ్" కంపెనీవారి ప్రఖ్యాత గడియారంకంటె కూడా సరిగ్గా కైము తెలుపగలదీగడియారం అయితే యీ బ్రిటిష్ గడియారం రోజుకు సెకండులో వెయ్యివంతులలో రెండువంతులూ, లేక మూడు వంతులు తప్పు తిరుగుతుంది వ్యడర్ ఫెల్చెంలో అనే ఉక్రేనియన్ ఇంజినీరు యింతకంటె మంచి నమ్మకమైన కాలాన్ని కనిపెట్టాడు. ఇది బేటరీతో పనిచేస్తుంది. ఇది రోజుకు సెకండులో ఒక వెయ్యోవంతుకంటె తప్పు తిరగదు.

రుణమేడు 2 లక్షల టన్నుల సిమెంటు ఎగుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ఈ ఏడు 2 లక్షల టన్నుల సిమెంటును ఎగుమతి చేయాలని సంకల్పించారనీ ఇందువల్ల 80 లక్షల రూపాయలు విదేశీ ద్రవ్యం వస్తుందని అంచనా వేశారనీ, పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయ్‌షా లోకసభలో శ్రీ కేడియస్ మరిముగ్గురు సభ్యులు వేసిన ప్రశ్నకు జవాబిచ్చారు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఈ ఎగుమతులు చేస్తుందనీ ఎగుమతులవల్ల ఏమైనా నష్టమవస్తే దానిని ప్రభుత్వ వాణిజ్య సంస్థ, ప్రభుత్వం, పరిశ్రమలు భరించవలసి ఉంటుందనీ, ఆయన అన్నారు. సిమెంటు ఫ్యాక్టరీలనుండి నేకరించి, దేశంలోని వివిధ ప్రాంతాలకు సరఫరాచేసే వ్యాపారంలో సంవత్సరం మొత్తంమీద ప్రభుత్వ వాణిజ్య సంస్థకు సుమారు 80 లక్షల రూపాయలు లాభంవచ్చిఉంటుందనిఅంచనా వేయబడిందని శ్రీ షా వెల్లడించారు. ప్రస్తుతం సిమెంటును టన్ను ఒకటికి 117.50 రూపాయలకు అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు

చైనాలో భారత జాతీయులు

పాంమై మునిసిపల్ కౌన్సిలు కొలువులో ఉన్న భారత జాతీయులకు పెద్ద మొత్తాలు బాకీ పెట్టారనీ, భారత ప్రభుత్వం ఈ విషయమై చైనా రిపబ్లిక్‌కు విజ్ఞప్తులు చేసిందనీ, ఆ విజ్ఞప్తులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయనీ విదేశాంగ మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ పాదత్ అలీ ఖాన్ లోకసభలో చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీ సభ్యుని రాజీనామా

హుస్నాబాద్, ఆగస్టు 18

శ్రీ ఎ. హనుమంతరెడ్డి ఇలా వాస్తున్నారు:

"నేను గత కొన్ని సంవత్సరముల నుండి కమ్యూనిస్టు పార్టీ సభ్యునిగా వుంటూ పార్టీ కార్యకలాపాలలో పాల్గొంటూ వచ్చాను. నేడు పార్టీలో జరుగుతున్న వ్యక్తిగత, గ్రూపు తత్వ, నియంతృత్వాలు సహించలేక కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా ఇస్తూ కాంగ్రెసులో చేరుతున్నాను".

విళంబి సం॥ అధికశ్రావణ శుద్ధదశమి
రా 6-44 చిత్త రా 1-14
ఉ వ. 10-39 మొ: 11-57 వరకు
(శాలివాహన శకము: 28-5-1880)
1958 ఆగస్టు 19 మంగళ వారము.

ఈశ్వర స్మరణ

"హిందూమతము, బౌద్ధమతము, క్రైస్తవమతము మహమ్మదీయ మతము, మొదలగు మతములన్నియు ఏదో యొక రూపములో ఈశ్వరుని నామమును స్మరించుచునే యున్నవి. బౌద్ధమతము ఈశ్వరుని పేరు తలపెట్టనట్లు కన్పించును. కాని అందుకూడ బుద్ధునిపేరు స్మరింపబడుచునే యున్నది."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 ఆగస్టు 19
మంగళ వారము

సహకార సంఘాల బిలు

సహకార సంఘాలు నిర్దుష్టముగాను, సమర్థవంతముగాను నిర్వహించుటకొరకు కేంద్రప్రభుత్వము ఒక నమూనా బిల్లును రాష్ట్రాలకు పంపించినదనియు, ఆ బిల్లుపైన తన అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వము కేంద్రానికి పంపగలదనియు పత్రికా విలేఖరులతో మాట్లాడుచు సహకార శాఖ మంత్రిగారు వెల్లడిచేసినారు. రాబోవు బడ్జెటుసెషన్‌లో సహకారబిల్లు ప్రవేశపెట్టుట జరుగగలదని కూడ యీ సందర్భమున మంత్రిగారు తెలిపియున్నారు. ఈ బిల్లు సహకారసంఘాల సక్రమ నిర్వహణకు ఉపయుక్తము కాగలదని మంత్రిగారు ఆశించినారు. మంత్రిగారు వెల్లడిచేసిన ఆశ సఫలము కావలెనని మేము ఆశించుచున్నాము.

తెలంగాణ జిల్లాలలో సహకార ఉద్యమము ప్రాథమిక దశలోనే కలదని యీ సందర్భమున స్వయముగా మంత్రిగారు వెల్లడిచేసి యున్నారు. అందుచేత దీనిని పరమ ప్రమాణముగా స్వీకరించవచ్చును. సహకారోద్యమ వ్యాప్తికి సంబంధించిన కొన్నివివరాలను యీసందర్భమున మంత్రిగారు తెలియజేసి యున్నారు. ఈ వివరాలు చాలమట్టుకు ఇకముందు జరుగగల పనికి సంబంధించినవి. ఇప్పటి వరకు జరిగిన సహకారోద్యమ వ్యాప్తి ప్రత్యేకముగా పేర్కొన దగినది యేమియును లేదని మంత్రిగారు తెలిపిన అంకెలు చక్కగా ఋజువు చేయుచున్నవి. గడచిన రెండు సంవత్సరాలలో తెలంగాణ ప్రాంతమున అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయుటలో తగిన కృషి జరుగలేదు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోసగానికన్న యెక్కువకాలము గడచి పోయినది. మిగిలిన కాలములోనైన తెలంగాణ అభివృద్ధిపట్ల ప్రత్యేక శ్రద్ధ వహింపబడుట అవసరము. సహకారశాఖమంత్రిగారు తమ ప్రకటనలో తెలంగాణజిల్లాల యందు సహకారోద్యమ అభివృద్ధి చెప్పదగినది యేమియును జరుగలేదని చెప్పిన సత్యము, విద్య, ఆరోగ్యము మొదలైనజాతీయాభ్యుదయ ప్రణాళికలకు బాగుగా అన్వయించుచున్నది.

మంత్రిగారు తమ ప్రసంగములో సహకారసంఘాలు వ్యక్తుల రాజకీయ ప్రయోజనాలకు బలి కావలసి వచ్చుచున్న సంఘటనలు కలవని పేర్కొనినారు. ఇటువంటి సంఘటనలను గూర్చి మేముకూడ వినినాము. వ్యక్తుల స్వార్థ ప్రయోజనాలకు సహకార సంఘాలు దుర్వినియోగ మగుచున్న వనియు, కొందరు వ్యక్తుల ధనార్జనకు యీ సహకార సంఘాలుమంచి సాధనాలుగా నున్నవనియు మేము వినినాము. మంత్రిగారికి ప్రకటనలో కూడ యీ సత్యము ధ్వనించుచున్నది. మంత్రిగారు యీ విషయమై పరిశీలించుట మిక్కిలి అవసరము; సహకార సంఘాలలో డబ్బు ఆకర్షణ ఎక్కువగలదు. ఈ డబ్బు సద్వినియోగమునుగూర్చి, సహకార సంఘాల సక్రమ నిర్వహణను గూర్చి, ప్రతిసంవత్సరము యెన్నికలు జరిపి లెక్కలను ఆడిట్ చేయించి, సంఘాలను సక్రమముగా నిర్వహించుటను గూర్చి సహకారశాఖ ప్రత్యేక శ్రద్ధను వహించవలసి యుండును. లక్షల రూపాయిలతో కూడిన 11 సంస్థల నిర్వహణనుగూర్చి తగిన పర్యవేక్షణ యొక్క అవశ్యకత కలదు. వ్యక్తుల అవినీతి, అన్యాయముగా ధనార్జనాసక్తి సహకారసంఘాల అభివృద్ధికి హానికరముగా పరిణమించు ప్రమాదముకలదు. ఈ దృష్టితో సహకార సంఘాలలోని లోపాలు తొలగించి, సక్రమ నిర్వహణకు కట్టుబాటులు చేయవలసిన అవశ్యకత కలదు.

సహకార శాఖకూడ సమర్థవంతముగా పని జేయవలెను. ప్రస్తుతము సహకార శాఖను గూర్చి చాల అసంతృప్తి కలదు. సహకారశాఖ ఉద్యోగులు తమను తాము నిరంకుశపరిపాలకులుగా భావించుకొనుట కలదని వినినాము. ఉత్తరానికి సహకార శాఖనుండి ప్రత్యుత్తరము లభించని నిదర్శనాలు మా దృష్టికి వచ్చినవి. సహకార సంఘాలతో పాటుసహకారశాఖకూడ సంతృప్తికరముగా పనిచేయవలసియుండును. సహకారశాఖనుండి తగిన సహకారము లభించుట లేదని కొన్ని నిదర్శనాలు మాదృష్టికి తీసికొని రాబడినవి. అందుచేత సహకారశాఖ సమర్థవంతముగాను, చిత్తశుద్ధితోను నిష్కళంకముగాను పనిచేయుటకుమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ వహించవలెను.

బొంబాయిలో రాష్ట్రపతి

బొంబాయి, ఆగస్టు 18

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ బెంగుళూరునుండి యీ మధ్యాహ్నం ఇక్కడికి చేరారు. మద్రాసు ఎక్స్‌ప్రెస్‌కు తగుల్చబడిన ఒక ప్రత్యేక బోగీలో ఆయన ప్రయాణం చేశారు

గవర్నర్ శ్రీ ప్రకాశా, ముఖ్యమంత్రి శ్రీచ్యవన్, ఉన్నతాధికారులు ఆయనకు స్వాగత మిచ్చారు. రాష్ట్రపతి వెంటనే రాజభవన్‌కువెళ్ళి విశ్రాంతి గైకొన్నారు.

తరువాత రాష్ట్రపతి డా॥ ప్రసాద్ సాయింత్రం ప్రొంటియర్ మెయిల్‌లో బొంబాయి సెంట్రల్ స్టేషన్‌మండి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు- గవర్నరు తదితర ముఖ్యులు వీడ్కోలిచ్చారు-

రాష్ట్రపతి ఏ కార్యక్రమాల్లోను పాల్గొలేదు-

శ్రీమాడపాటిహనుమంతరావు కౌన్సిల్ అధ్యక్షత రెండేళ్ళు

లాట్లు తీయగా 26 గురికి రెండేళ్ళు, 26గురికి నాల్గేళ్ళు, మిగిలినవారికి ఆరేళ్ల పదవీ ఫలితాలు

హైదరాబాద్, ఆగస్టు 18

ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలోని 78 సభ్యుల పదవీకాలాన్ని నిర్ణయించేందుకు నేడు లాట్లు తీయబడ్డాయి. ఫలితాల ప్రకారం 26 గురికి 2 సంవత్సరాలు (1960 జూన్ వరకు), మరో 26 గురికి 4 సంవత్సరాలు, మిగిలిన వారికి ఆరు సంవత్సరాల పదవీ కాలం స్థిరపడింది.

వామినేటెడ్ సభ్యులు 12 మంది పదవీకాలాన్ని గవర్నర్ నిర్ణయిస్తారు.

నేడు తీయబడిన లాట్ల ప్రకారం కౌన్సిల్ అధ్యక్షుడు పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు పదవీకాలం రెండు సంవత్సరాలతోనే ముగుస్తుంది. కాని ప్రతిపక్ష నాయకుడు సుద్దుంబుహెచ్ ఔద్రీవ్ ఆరు సంవత్సరాలూ పదవిలో ఉంటారు.

శ్రీమతి భారతీదేవి రంగా(కాం) శ్రీమతి మానికొండ సూర్యావతి ఆరు సంవత్సరాల ఎగువసభ సభ్యత్వం అనుభవించగలరు. శ్రీమతి జాస్తి సీతామహాలక్ష్మి, పైజున్నీసాబేగం, ద్రోణం రాజులక్ష్మిబాయమ్మల పదవీకాలం 2 సంవత్సరాలతోనే ముగుస్తుంది.

రెండేళ్ళలోనే సభ్యత్వంనుండి విరమించే ఎం-ఎల్-సి-లలో కాంగ్రెసువారు 18మంది కమ్యూనిస్టులు 8, స్వతంత్రులు 5 గురు ఉన్నారు నాల్గేళ్ళ పదవీకాలంవారు కాంగ్రెసు 10, కమ్యూనిస్టులు 3, సోషలిస్టులు 2, స్వతంత్రులు 11 గురు ఉన్నారు. ఆరేళ్ళ గడువు గలవారు కాంగ్రెసు 15, కమ్యూనిస్టులు 5, స్వతంత్రులు 8 గురు.

ప్రతి రెండేళ్లకు నలుగురు చొప్పున గవర్నర్ నియమించిన సభ్యులు కూడా రిటైరవుతుంటారు.

రెండేళ్ళపాటు ఎం-ఎల్-సి-లుగా ఉండేవారు వీరు: అశావుర్ రహమాన్, ఎం- ఆనందం, కె- సీతామహాలక్ష్మి, కె- మనోహరరావు కాళోజి నారాయణరావు. వి- సత్యనారాయణమూర్తి, టి- వీరభద్రరావు, ఆర్- రామలింగరాజు, సుకు అప్పారావు, ఆదికేశవులు నాయుడు, డి- పాండురంగారెడ్డి. డి- నారాయణరెడ్డి, వై- ఈశ్వరరెడ్డి, రాజు వెంకట సుబ్బారెడ్డి, కె- షర్ఫుద్దీన్, అబు యూసఫ్, బి- పరాశివన్, డి- లక్ష్మీబాయమ్మ, కె- సి- వాగిరెడ్డి, ఎన్. ఎం- విలియమ్స్, ఫయిజున్నీసా, ఎం- వెంకట సూర్యసుబ్బరాజు, మాడపాటి హనుమంతరావు, లింగయ్య, ఎం- సుబ్బారెడ్డి, మేక్ గాలిబ్.

వాలుగుయేళ్ళ గడువు కలవారు: ఎస్-వి- పి- వి- కె- సత్యనారాయణరావు. అవసరాల రామారావు, ఎం- వెంకటశాస్త్రి, వి- శ్రీ రామ్మూర్తి, డి- సత్యసుబ్రహ్మణ్యం, వి- పురుషోత్తం, జి- రంగారావు నాయుడు, అప్పన్నదొర, కె- అప్పుడు, టి-రాఘవదాస్, పి- వెంకటరమణ, రఘోత్తమరెడ్డి, హనుమంతరెడ్డి, ఇ- లక్ష్మారెడ్డి, మహ్మద్ అరిఫ్‌ఖాన్, గంగారాం, గుంటూరు భావనయ్య, గుత్తి రాజారావు, గొట్టిపాటి బ్రహ్మయ్య. ఎన్-వి- జగన్నాథం, వైడా వెంకట నారాయణ, బి- సుబ్బారావు, బెండి కూర్మన్న, బెజవాడ పాపిరెడ్డి, రావు అచ్చయ్యరావు, వై-ఎస్-రావు.

ఆరేళ్లు పదవిలో ఉండేవారు:నివర్తి వెంకటసుబ్బయ్య. ఎం-వి- కృష్ణారెడ్డి. సింగరాజు రామకృష్ణయ్య, డి- వి- సుబ్బాశాస్త్రి, కొల్లా వెంకయ్య, పి- పి- వెంకట కృష్ణారెడ్డి. పి-వీరరాఘవరెడ్డి, బి- ఆదినారాయణరావు, మానికొండ సూర్యావతి, వి- సత్యనారాయణరావు, ఎర్రన సత్యనారాయణ, గురువారెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకట నరసింహారావు, ఎస్- సిద్దారెడ్డి, సుబ్రహ్మణ్యం, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, జి- బుచ్చిఅప్పారావు, గోగినేని భారతీదేవి, చిన్నాశివరెడ్డి, సి- వరకురాం నాయుడు, డి- రమాకాంతరావు, కె-వి- ప్రకాశరెడ్డి, భోజరెడ్డి, మక్దుం మొహియొద్దీన్, ఆర్-సీతారామయ్య.

చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ శ్రీ కె- సుబ్బరావు, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, పలువురు ఎం- ఎల్- ఏ-ల సమక్షంలో కౌన్సిల్ కార్యదర్శి శ్రీజి-వి- చౌదరి యీ ఉదయం కౌన్సిల్ హాల్లో లాట్లు తీశారు. (యు-పి-ఐ)

కేంద్ర న్యాయమంత్రిత్వశాఖ రెండు డిపార్టుమెంటులుగా విభజన

న్యూఢిల్లీ, ఆగస్టు 18

రాజ్యాంగంలోని 77 వ సూత్రంలోని 3వ క్లాజును అనుసరించి న్యాయ మంత్రిత్వశాఖను ఆగస్టు 12వ తేదీన లీగల్ అఫైర్సు డిపార్టుమెంటుగాను' లెజిస్లేటివ్ డిపార్టుమెంటుగాను విడదీస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు చేసినట్లు మంత్రివర్గ కార్యదర్శికాలయం ఒక పత్రికా ప్రకటన చేసింది.

ఢిల్లీలో నీటి సప్లయి బంద్

లోకసభలో విరామ తీర్మానం

న్యూఢిల్లీ, ఆగస్టు 18

నేటి ఉదయంనుండి యావత్తు రాజధానీ నగరంలోను ఒక్కచుక్క నీరు కూడా సప్లయి కాలేదు. యమునానది నీటిమట్టం తగ్గినందున నీటిపంపులు ఏర్పాటైన వజీరాబాద్ వాటర్ వర్క్సు వైపునగల కాలువలో తగినంత నీరులేక నిన్నటినుండీ కూడా కొన్ని ప్రాంతాలలో నీటికొరత ఏర్పడింది

నేడు పూర్తిగా నీటిసప్లయి బందు అయినందున చాల ఇళ్లలో ప్రొయ్యిలో పిల్లిలేవనేలేదు. చాలమంది ఉద్యోగులు, ఎం.పిలు, స్నానాలు చేయకుండానే తమ పనులకు హాజరయ్యారు. కొందరు ఫిల్టరు కాని నీటితో స్నానాలు చేయాల్సివచ్చింది. నీటిసప్లయి లేనందున పాఠశాలలకు కాలురు వెళ్లలేకపోయారు.

ఈ నీటి సప్లయి బందును గురించి నేడు లోకసభలో ఇద్దరు పి ఎస్.పి సభ్యులు శ్రీ ఎస్ బి గోరే, శ్రీ నాథ్ పాయ్‌లు ప్రవేశపెట్టిన విరామతీర్మానాన్ని స్పీకర్ శ్రీ అనంతశయనమయ్యంగార్ అంగీకరించారు. ఈ తీర్మానాన్ని 50 మంది ఎం.పిలు బలపరిచారు. ఇది 50 మంది ఎం.పిల తీర్మానమే కాదుఅందరిదీను అనిస్పీకర్ రిమార్కు చేశారు.

ప్రతియేటా కొన్నేళ్ళుగా ఇలాగే జరుగుతున్నదనీ ఏమీ విచారణ జరిపించి మరమ్మతులు జరిపించలేదనీ కాంగ్రెస్ విచారణాసంఘం మూడేళ్ల క్రితం నీటిసప్లయికి వేరే ఏర్పాటు చేయాలనీ సిఫార్సుచేసిఉందనీ కమ్యూనిస్టు డిప్యూటీ నాయకుడు శ్రీ ఎ.కె. గోపాలన్ అన్నారు.

శ్రీ నాథ్‌పాయ్ చాలమంది తమలో నీళ్ళు త్రాగనిదే పనిచేయలేరనీ అందువల్ల కొంత నీరుతెప్పించి లాబీల్లో ఏర్పాటు చేయాలనీ అన్నారు శ్రీ మహావీర్ త్యాగి దీన్ని బలపరిచారు.

స్పీకర్ జవాబిస్తూ లాబీల్లో పానీయాలు సిద్ధపరిచామని అన్నారు.

ఆరోగ్యమంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ యీ విషయమై ప్రకటనచేస్తూ ఆగస్టు 15న నీటిమట్టం తగ్గుతున్నట్లు ఇంజనీర్లు గమనించారనీ నిన్నటి కొన్నిచోట్ల నీళ్ళురాలేదనీ అకస్మాత్తుగా మరింత నీటిమట్టం తగ్గి నేటి తీవ్రపరిస్థితి ఏర్పడిందని అన్నారు. నీటిసప్లయికై గత 48 గంటలనుండి 8 వేలమంది క్రొత్తకాలువ త్రవ్వుతున్నారనీ యీ సాయింత్రానికి ఆ కాలువ పని పూర్తిఅయి నీటిసప్లయి జరుగవచ్చుననీ శ్రీ కర్మార్కర్ తెలిపారు.

నేటి సాయింత్రం 4 గంటలకు విరామ తీర్మానంపై చర్చకు కేటాయించబడింది.

హిందూరాజ్ పార్టీకార్యదర్శి శ్రీ ధట్టే అరెస్టు

రాష్ట్రపతికి నల్లజండాలు చూపుతానని ప్రకటించిన వ్యక్తి

బొంబాయి, ఆగస్టు 18

అఖిలభారత హిందూ రాజ్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.జి. ధట్టే మరి ముగ్గురు పార్టీ వలంటీర్లు యీ ఉదయం గిర్గాంలోని శ్రీ ధట్టే ఇంట పోలీసులచే కస్టడీలోకి తీసుకోబడ్డారు.

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ బొంబాయికి వస్తున్న సందర్భంగా విక్టోరియా టెర్మినస్ స్టేషన్‌లో తాను నల్లజండాల ప్రదర్శనం జరుపుతానని శ్రీ ధట్టే ప్రకటించి ఉన్నాడు.

అహ్మదాబాద్‌లోను గుజరాత్‌లోని ఇతర ప్రాంతాలలో జరిగిన కాల్పులకు నిరసనగా యీ ప్రదర్శనను శ్రీ ధట్టే ఉద్దేశించారు. గోవధ నిషేధింపబడనందుకు, గుజరాత్ మహారాష్ట్ర భాషారాష్ట్రాలు ఏర్పరచనందుకు కూడా శ్రీ ధట్టే యీ ప్రదర్శనలను తలపెట్టారు.

ఆసియా,ఆఫ్రికా చలన చిత్రోత్సవం

మాస్కో, ఆగస్టు 18

ఆగస్టు 20 నుండి సెప్టెంబరు 3 వరకూ తాష్కెంట్‌లో జరుగనున్న ఆసియా, ఆఫ్రికా చలన చిత్రోత్సవానికి సన్నాహాలు చురుగ్గా సాగుతున్నాయి. ఈఉత్సవ చిహ్నం ఆసియా ఆఫ్రికా ఖండాలుగల గోళానికి ఆఫ్రో ఆసియన్ చలన చిత్రోత్సవం-తాష్కెంట్ 1958" అని ఉజ్బెక్ భాషలో వ్రాయబడి వున్న ఫిల్ము రిబ్బన్ చుట్టివున్నట్టుగా వుంటుంది.

30 ప్రాచ్యదేశాలనుండి, ఎనిమిది సోవియట్ మధ్య ఆసియా, ట్రాన్స్‌కేసియా రిపబ్లిక్కుల నుండి వచ్చిన చిత్రాలు యీ ఉత్సవంలో ప్రదర్శించబడతాయి.

"బాఖీ" అనే ఫీచర్ ఫిల్ము, "పర్వతాల పిలుపు", "కాశ్మీరు ఉత్సవం" అనే కాక్యుమెంటరీచిత్రాలూ భారతదేశం తరపున యిందులో ప్రదర్శించబడతాయి. సినీమా ప్రేక్షకులతో నమారేళాలూ, తదితర వేడుకలూ కూడా యీ సందర్భములో జరుగుతాయి.

400 సులభ విజ్ఞాన చిత్రాల నిర్మాణానికి సోవియట్ ప్రణాళిక

సులభ విజ్ఞాన చలనచిత్ర త్రైవర్ష ప్రణాళిక ననుసరించి 400 లకు పైగా ఫిల్ములు నిర్మించబడతాయి. వీటిలో సగం సోవియట్ సాంకేతికాభివృద్ధికి సంబంధించినవి. కొన్ని చిత్రాలు సోవియట్ రోదసీ పరిశోధనలో సాధింపబడిన విజయాలను చూపిస్తాయి. వీటిలో "గొప్ప సహాయకారి" అనే చిత్రం సోవియట్ స్పుత్నిక్‌లలో జరిగిన పరిశోధనల గురించి తెలియజేస్తుంది సోవియట్ రాకెట్ లెక్కాలజీలోనూ, అంతరిక్షయానానికి మానవులకి చేసే శిక్షణలోనూ యిటీవల సాధింపబడిన విజయాల గూర్చి కొన్ని చిత్రాలుంటాయి. సోవియటుదేశంలో రవాణాలోనూ భూగర్భ శాస్త్రంలోనూ శాంతిప్రయోజనాలకు అణుశక్తి వినియోగంగురించి 20 చిత్రాలు తీయబడతాయి. పరిశ్రమల్లో సాంకేతికాభివృద్ధిగూర్చి చాలా చిత్రాలు, సాహిత్యము కళల గూర్చి 70 చిత్రాలు తీయబడతాయి. (టాస్).

జీర్ణావస్థలో వున్న పాత ఫిల్ముల పునరుద్ధరణ

జీర్ణావస్థలో నున్న పాత ఫిల్ములను పునరుద్ధరించడ మెలాగో లెనిన్‌గ్రాడ్‌లోని "కినాఫ్" కర్మాగారం నిర్మించిన ఒకప్రత్యేక ఆటోమేటిక్ యంత్రం యీసమస్యను పరిష్కరించింది. పెద్ద ఖర్చుతో వాటిని మళ్ళీ వింటుచేయనవసరంలేకుండా అది పాగు చేస్తుంది.

ఈయంత్రం తన ప్రత్యేక లోపాలు కుంచెలతో (వీటితీగెలు తలవెంట్రుకల వలె సన్నంగా వుంటాయి) ఫిల్ములను డైర్తిక్లీనింగ్ చేస్తుంది. తరువాత ఒక రసాయనికద్రవంతో వాటిమీది మరకలు మురికీ మొదలైనవి తొలగిస్తుంది. గీతలు తదితరలోపాలను తొలగిస్తుంది. దీనికై ఫిల్ముకు వలచటి నున్నటి మెరుగు యివ్వగల ఏసిటోన్, ప్రత్యేకగా జరిపిన్న లు ఉపయోగించబడతాయి. ఫిల్ము ఎక్కడైనాచినిగివుంటే యంత్రం దానంతటదే నిలిచిపోతుంది. ఈ విధంగా యీయంత్రం గంటకు 800-400 మీటర్ల ఫిల్ముని ఏకబిగిని పాగుచేయగలదు.

లెనిన్‌గ్రాడ్‌లో అప్పుడే 10 లక్షల మీటర్ల ఫిల్ము దీనితో పునరుద్ధరించబడింది. ఈఏడాది "కినాఫ్" యంత్రాగారం యిటువంటి 12 యంత్రాలను నిర్మించనున్నది.

చంద్రమండలానికి రాకెట్ ప్రయోగం

అమెరికా ప్రయత్నవైఫల్యం

కేప్ కానవెరల్, ఆగస్టు 18

అమెరికా నేటి సాయింత్రం చంద్రమండలంలోనికి రాకెట్‌ను ప్రయోగించినది. అయితే, ఆతరువాత 77 సెకన్లలో అది పేలిపోయింది. చంద్రమండలానికి చుట్టూ గల ప్రదేశాన్ని పరిశీలించి, సమాచారాన్ని పంపడానికి వీలుగా ఒక "స్పుత్నిక్" కూడ ఈ రాకెట్‌లో అమర్చబడింది. భూమినుండి కనబడని చంద్రమండల భాగాన్ని ఫొటో తీయడానికి తగు పరికరాలు కూడ అందు అమర్చబడినవి.

ఇట్టి రాకెట్ ప్రయోగించబడటం యిదే మొదటిసారి.

ఈ రాకెట్ పేలిపోవడానికి కారణాలు యింకా తెలియడంలేదు. చంద్రుని చుట్టూ గల ప్రదేశాన్ని పరిశోధించడానికి స్పుత్నిక్ గల మరో రాకెట్ త్వరలో విడువబడుతుందని ఒక ప్రతినిధి అన్నారు.

పరిషత్ సత్యాగ్రహుల రెండోజట్టు అరెస్టు

అహ్మదాబాద్, ఆగస్టు 18: గుజరాత్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ఎం.ఎల్.సి అగు శ్రీ దినకర మెహతా వాయకత్వాన నేడు గుజరాత్ జనతా పరిషత్ సత్యాగ్రహుల రెండోజట్టు అరెస్టు అయింది. ఈజట్టులో ముగ్గురు కమ్యూనిస్టులు, ఇద్దరు ప్రజాసోషలిస్టులు, ఇద్దరు పరిషత్కార్యకర్తలు ఉన్నారు.

ప్రణాళికా విజయమే ప్రజా విజయం

జంటనగరాల స్వాతంత్ర్యోత్సవ సభల్లో ప్రముఖుల ఉద్బోధ

హైదరాబాద్, ఆగస్టు 18

జంట నగరాల్లోను, తెలంగాణ గ్రామాల్లోనూ యీయేడు అత్యుత్సాహంతో జరుపబడిన 11 వ స్వాతంత్ర్య దినోత్సవ వార్తలు అనుదినం మా కార్యాలయానికి చేరుతున్నాయి. వాటిని క్లుప్తంగా యీ దిగువ ఇస్తున్నాము - సం॥)

ముషీరాబాద్‌లోని హైదరాబాద్ మహేంద్ర వెదురు పారిశ్రామిక సహకార సంఘంలో వ్యవసాయ మంత్రి శ్రీ వి. తిమ్మారెడ్డి పతాకం ఎగురవేశారు. సమైక్యతతో వ్యవహరించాలనీ నిరుద్యోగ నిర్మూలనకు దోహదంగా వెదురు పారిశ్రామికుల సంఘరనూ సహకారసంఘం క్రిందికి తెస్తే ప్రభుత్వ ధనసహాయం లభించగలదనీ ఆయన అన్నారు. శ్రీ వి. వి. గురుమూర్తి (ఎం.ఎల్.ఏ), శ్రీ ఎస్.ఆర్. వెంకటేశం కూడా ప్రసంగించారు.

అన్వరుల్ ఉలూం డిగ్రీకాలేజి అన్వరుల్ ఉలూం కామర్స్ డిప్లొమా కాలేజీల సంయుక్తాధ్వర్యాన జరిగినస్వాతంత్ర్య దినోత్సవంలో ప్రిన్సిపాల్ వయ్యదలీ అఖ్తర్ పతాకం ఎగురవేశారు. ఉభయ కళాశాలల విద్యార్థి యూనియన్ల అధ్యక్షులు మహ్మద్ ఇక్బాల్, మహ్మద్ రజ్వీ కొందరు విద్యార్థులు ప్రసంగించారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా విజయంపట్ల యువజనుల బాధ్యతను ప్రిన్సిపాల్ వివరించారు.

హైదరాబాద్ దాల్ మిల్ మర్చంట్స్ అసోసియేషన్ ఆవరణలో ఇరిగేషన్ మంత్రి శ్రీ కె వి నరసింగరావు పతాకావిష్కరణంకావించారు. పిల్లలకు మిఠాయిపంచబడింది. హిందీ నగర్ యూనిట్ కాంగ్రెస్ కమిటీవారి స్వాతంత్ర్యోత్సవంలో గోషామహల్‌లో శ్రీ కె. వి. పతాకాన్ని ఎగురవేశారు.

స్వాతంత్ర్య దినోత్సవంవాడు ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల పోలీసుల యూనిఫారంలో గల కేడాలు తదితరలోపాలను తొలగిస్తుంది. దీనికై ఫిల్ముకు వలచటి నున్నటి మెరుగు యివ్వగల ఏసిటోన్, ప్రత్యేకగా జరిపిన్న లు ఉపయోగించబడతాయి. ఫిల్ము ఎక్కడైనాచినిగివుంటే యంత్రం దానంతటదే నిలిచిపోతుంది. ఈ విధంగా యీయంత్రం గంటకు 800-400 మీటర్ల ఫిల్ముని ఏకబిగిని పాగుచేయగలదు.

లెనిన్‌గ్రాడ్‌లో అప్పుడే 10 లక్షల మీటర్ల ఫిల్ము దీనితో పునరుద్ధరించబడింది. ఈఏడాది "కినాఫ్" యంత్రాగారం యిటువంటి 12 యంత్రాలను నిర్మించనున్నది.

సోలంగంచబడి ఒకే యూనిఫారం ప్రవేశపెట్టబడింది.

హైదరాబాద్ మహిళా పారిశ్రామిక సహకార సంఘంవారు స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన వీరుల సంస్మరణ చిహ్నంగా రెండు నిముషాలు మౌన ప్రార్థన జరిపారు. దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించేందుకు సమైక్యంగా ఎల్లరూ ప్రణాళికా విజయానికి పాటుపడాలని సంఘ కార

14 వ సంయుక్త వారము

రీగల్ హైదరాబాద్.
రాజేశ్వర్ సికింద్రాబాద్.
జి. ఆర్. టాకీస్ హనుమకొండ
(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

4 వ సంయుక్త వారము
ప్రభా పిక్చర్స్
ఆడపెత్తనం

తా॥ అంజలీదేవి, ఎ. నాగేశ్వరరావు, రేలంగి, రాజసులోచన, గుమ్మడి, కన్నాంబ, సూర్యకళ.

దీపక్ హైద్రాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.
రామాటాకీస్ - వరంగల్.
(CIMA) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి
ఎ. వి. ఎమ్. వారి
భూకైలాస్ (తెలుగు)
షీష్‌మహల్ - అమీర్‌పేట.
(Trupix) కర్నాటక ఫిల్మ్స్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి
"అరేబియన్ నైట్స్" నుండి గైకొనబడిన మహత్తర కథావస్తువు.
గోల్డెన్ మూవీస్ సమర్పించు
'సిమ్ సిమ్ మర్జినా'
తా॥ షకీల్, మహీపాల్, హీరాలాల్, మారుతి, హెలెన్, నిరంజన్‌శర్మ, రూప్‌మాల మరియు తివారి.
ప్లేట్ హైద్రాబాద్. పిక్చర్ హౌస్ హైద్రాబాద్.
(Trupix) విజయ రిలీజ్.

పౌరపరిపాలనా రంగంలో రాజకీయాలు

మంత్రి మెహదీ నవాజ్ జంగ్ నిరసన

కడప, ఆగస్టు 17

సహకార శాఖామాత్యులు నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ ఆగస్టు 7వ తేదీన కడప సందర్శించారు. వైభవోపేతంగా అలంకరింపబడిన మత్తుకృష్ణ థియేటర్‌లో వారికి మునిసిపల్ కౌన్సిల్ పేర సన్మాన పత్రం సమర్పించింది. సన్మానానికి సమాధానంగా ప్రసంగిస్తూ కౌన్సిలర్లు, ఎగ్జిక్యూటివ్ అధికార్లు ప్రజాసేవా భావంతో సహకరించి పని చేస్తే కడప ఆదర్శవంతమైన పట్టణముగా రూపొందగలదని మంత్రి ఆశాభావం వ్యక్తపరిచారు. కౌన్సిలర్లు పౌరులతో సన్నిహిత సంబంధాలను కలిగి వుండాలనీ, శ్రద్ధగా ప్రజల అవసరాలను, ఇబ్బందులను పరిశీలించి, త్వరితగతిలో అవసరమైన చర్యలు గైకొనాలనీ ఆయన సలహా ఇచ్చారు. పౌరపరిపాలనా రంగంలోకి రాజకీయాలను చొప్పించే ప్రయత్నాలను మంత్రి ఖండించారు. ద్వితీయ ప్రణాళిక క్రింద కొనసాగుతున్న వివిధ పథకాలద్వారా దేశంలో సర్వతోముఖాభివృద్ధి సాధించటానికి ప్రభుత్వం ఆదుర్దాపడుతున్నదనీ, యీ పథకాల నిర్వహణలో ప్రజలు తమవంతు బాధ్యతలను విస్మరించరాదనీ ఆయన పేర్కొంటారు. కడప పురపాలక సంఘాధ్యక్షుడు, శాసన సభ్యుడు శ్రీ మహమ్మద్ రహంతుల్లా కృతజ్ఞతాభివందనలర్పించారు.

కడపజిల్లాఒంటిమిట్టలోమాధ్యమిక పాఠశాలకు మెహదీ నవాజ్ జంగ్ ప్రారంభోత్సవం చేశారు కూడా. శాసనసభలో సోషలిస్టు పార్టీనాయకుడు శ్రీ వి. రత్నసభాపతి యీసందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు.

చుట్టూకొండలు, నడివంలో సరస్సుతో అత్యంత సుందరమైనస్థలాన్ని పాఠశాలకొరకు ఎన్నుకున్న ప్రజల వివేకాన్ని ప్రారంభంలో మంత్రి ప్రశంసించారు. పాఠశాలల్లో నేర్పించే విద్య పిల్లలకు అన్ని విధాల విశాసం కలిగించేదిగా వుండాలని మంత్రి పేర్కొంటూ, వాని విద్యవల్ల ఏ విధముగా శ్రద్ధవహించవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు శ్రీ రత్నసభాపతి మంత్రిని సభకు పరిచయం చేశారు.

అనంతరం జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం రు. 10,000 లు మంజూరు చేసిందని చెప్పారు. ఆయన కృతజ్ఞతాభివందనలు కూడా అర్పించారు.

వెనుకబడిన తరగతులవారి సభ

హైద్రాబాద్, ఆగస్టు 18

శ్రీ వేములకూర్మయ్య (ఎం.ఎల్.ఏ) ఇలా తెలుపుతున్నారు:

గత ఏప్రియల్‌లో హైదరాబాదులో ఆల్ ఇండియా వెనుకబడిన జాతుల మహాజనసభ, ఆంధ్ర ప్రదేశ వెనుకబడిన జాతుల మహాజన సభలు జరిగిన సందర్భములో ఆంధ్ర ప్రదేశ హరిజన, గిరిజన (కొండ జాతులు), హరిజన క్రైస్తవ, వెనుకబడిన తరగతుల, ముస్లిముల ఆంధ్రప్రదేశ కార్యకర్తల మహాజనసభ శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షతన జరిగినది. ఆ మహాజనసభలో హరిజన, గిరిజన, హరిజన క్రైస్తవ, వెనుకబడినతరగతుల, ముస్లిం సంఘముల ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమస్యలను పరిష్కరించుకొనుటకు పైసంఘములవారంతా కలసి కృషి చేయవలసిన అవసరము ఎంతేని గలదని గుర్తించి ఆంధ్ర ప్రదేశ హరిజన గిరిజన, హరిజన క్రైస్తవ, వెనుకబడిన తరగతులు, ముస్లిముల ఫెడరేషను ఏర్పాటు చేసుకొనుటకు తీర్మానించబడింది.

ఈ తరగతులకు చెందినవారి సభ 22-8-58 సాయంత్రం 3 గంటలకు హైదరాబాదులో రీసాఫికల్ సొసైటీలో (తిలకు రోడ్డు- రెడ్డి మహాజన వసతి గృహము దగ్గర) జరుగును.

రేడియో

హైద్రాబాద్

405.4 మీ (740 కిలోసై)
42.02 మీటర్లు (7140 కిలోసై)
బుధవారం, ఆగస్టు 20

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 ఎం.వి. రమణమూర్తి (విజయవాడ నుండి రిలే) 7-45 గీతావళి (ఎ-భ), 8-00 అం-వా, 8-15హిం-వా, 8-30 కర్ణాటక సంగీత పాఠము, 8-45ఖోచే ఖాన్: తబ్లా, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 405.4 మీ (740 కిలోసై)
80.86 మీ (9720 కిలోసై)
12-30 ఘజల్ (భ), 1-00 కన్నడ కార్యక్రమము, 1-30 తె. నటరాజన్ 1-50 తె-వా, 2-00 సుగమ్ సంగీత్ (భ), 2-10 ఉ-వా, 2-20 ఉన్నతపాఠశాల విద్యార్థులకు ప్రకృతి శక్తులు, మానవాభ్యుదయం: వాయువు ప్రసంగము, హిందీపాఠము, 2-5) విరామ సంగీతము (భ), 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు (విజయవాడ నుండి రిలే), 3-30 విరామ సంగీతము (భ), 3-45 పాఠశాలలకు (ఉర్దూ). 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 405.4 మీ (740 కిలోసై)
60.14 మీ (4988 కిలోసై)
6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామసీమ విశేషాలేమిటి? జానపద గేయము, ఆంధ్రప్రదేశ్‌లో కార్మిక సంక్షేమము ప్రసంగము తె విశ్వనాథరెడ్డి, దొంగలున్నారు జాగ్రత్త రూపకము, బాల నేరస్థుల విచారణ-మరపురాని కొన్ని అనుభవాలు ప్రసంగం వినయకుమార్ పాటలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ,7-30 వీరపూజ ప్రయోజనాలు ప్రసంగము (మద్రాస్ నుండి రిలే), 7-40 విరామ సంగీతము (భ), 7-45 క్రీడారంగము సమీక్ష సిహెచ్.ఆచార్య, 7-55విరామ సంగీతము (భ), 8-00 "పరిచయం" కళాశాల, విశ్వవిద్యాలయ విద్యార్థుల రేడియో నాటికల పోటీలో తృతీయి బహుమతి నొందిన నాటిక రచన: సి. నరసింహం, నిర్వహణ: బందా కనకలింగేశ్వరరావు, 8-30 ఢిల్లీనుండిరిలే, 8-50 సుగమ్ సంగీత్ (భ), 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 తె.నటరాజన్, 10-00 హిందూస్థానీ సంగీత సభ (బొంబాయి నుండి రిలే) 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం,6-35ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని: రామదాసు కీర్తనలు, 7-00 తె-వా, 7-15 ఎమ్.వి. రమణమూర్తి, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 శాస్త్రీయ వాద్య సంగీతము (భ) టి.ఎస్.ఆర్. నటరాజసుందరమ్: నాదస్వరం (భ), 1-30 సుగమ్ సంగీత్ (ఎ-భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00క్లారినెట్:నిలయవిద్యాంసుడు, 2-20 హైద్రాబాద్‌నుండి రిలే, 2-50 క్లారినెట్: నిలయవిద్యాంసుడు, 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు ఇంగ్లీషు పాఠము, మన ఇరుగు పొరుగు రాష్ట్రాలు: బొంబాయి పరిశ్రమలు. వాణిజ్యము ప్రసంగ పాఠశాలల నుండి వచ్చిన వార్తలు, 3-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05ప్రాంతీయవార్తలు, 6-15గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 వీరపూజ ప్రయోజనాలు ప్రసంగము (మద్రాసు నుండి రిలే), 7-40 ఫిల్ము గీతాలు(భ), 8-00 పరిచయం నాటిక, 8-30 ఢిల్లీనుండిరిలే, 8-50 శాస్త్రీయ వాద్య సంగీత్ (భ), 9-00 ఆం-వా, 9-15 ఎం.వి. రమణమూర్తి, 9-30 ధ్వని సాహిత్యపత్రిక (మద్రాసునుండి రిలే), 10-15 ఎం.వి. రమణమూర్తి, జావళీలు, 10-30 వాతావరణసూచన ప్రసార సమాప్తి

విద్యుచ్ఛక్తి తీగెలుతెగి అగ్నికీలలు

హైద్రాబాద్, ఆగస్టు 18

ఎర్రగడ్డ క్షయఆస్పత్రి ప్రాంతములో 16 వ తేదీరాత్రి 8-30 గంటలకు విద్యుచ్ఛక్తి తీగెలు తెగి ఒక ఫర్లాంగు దూరము బ్రహ్మాండమయిన మంటలు చెలరేగాయి. ఆస్పత్రిలోని క్షయరోగులుప్రత్యేకంగామహిళావార్డులో నివారు భయభ్రాంతులైపోయి తమపడకలు వదలి పారిపోబోతుండగా డ్యూటీలో ఉన్న డాక్టరు శ్రీమతి జయలక్ష్మిదేవి ఎదురువచ్చి ధైర్యాన్ని చేకూర్చి వర్షమని ఎంచక ప్రతివార్డుకు పోయి రోగులను నిలిపింది. ఒకరిద్దరు స్పృహతప్పిపోగా ప్రథమ చికిత్స చేసినది. ఆమె కృషికి రోగులందరూ హర్షం వెల్లడించారు.

మధ్యప్రాచ్యంపై చర్యలకు దాగ్ హామర్షెల్డ్‌కు అధికారం

బహుశా సమితి తీర్మానించవచ్చునని అధ్యక్షుడు వెస్లీమన్రో సూచన

న్యూయార్క్, ఆగస్టు 18

మధ్యప్రాచ్య వ్యవహారాలను చర్చిస్తున్న ప్రస్తుత ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సమావేశం ఏదో ఒక పరిష్కార మార్గాన్ని సూచించగలదన్న విశ్వాసం తనకున్నట్లు సమితి అధ్యక్షుడు సర్ వెస్లీమన్రో నిన్న వెల్లడించాడు.

ఆయన ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో పాల్గొని మధ్య ప్రాచ్య సమైక్యత, రాజకీయ స్వాతంత్ర్యాలకు భంగంలేకుండా అవసరమైన చర్యల్ని తీసుకోవలసిందిగా సమితి కార్యదర్శి దాగ్ హామర్షెల్డుకు అధికారాలిస్తూ సమితి తీర్మానించవచ్చునని ఒక సూచన చేశాడు. (యు-పి-ఐ)

.....

ఏలూరులో పాలవాళ్ళ సమ్మె

నీళ్ళు కలుపుతున్నారని కేసులు పెడుతున్నందుకు నిరసన

ఏలూరు, ఆగస్టు 18

పాలలో నీళ్ళుకలిపి అమ్ముతున్నారని పలువురిపై కేసులు పెట్టబడుతున్నందున నిరసన పూర్వకంగా ఎలూరులోని పాలవాళ్ళు శనివారంనాడు సమ్మెచేశారు. దానితో కాఫీ హోటళ్ళకు పాలురాక హోటళ్ళన్నీ మూయవలసి వచ్చింది.

కల్తీలేని పాల నమునాను ప్రభుత్వ కెమిస్టుకు పంపినప్పటికీ కల్తీఉన్నట్లు తీర్మానిస్తున్నారని ఆరోపిస్తూ యీ పాల నమూనాల్ని స్థానికంగానే పరిశీలింపజేయాల్సిందిగా శ్రీ ఎన్ శ్రీనివాసరావు (ఎం. ఎల్. ఏ.) నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం కలెక్టరును కలిసి కోరింది.

.....

ఇరువురు జోర్డాన్ ప్రతినిధులకు కెయిరోలో శరణాగతి

కెయిరో, ఆగస్టు 18

కెయిరోలో రాజకీయశరణార్థులుగా నివసించడానికి అనుమతిని అభ్యర్థించిన ఇరువురు జోర్డాన్ ప్రతినిధులకు ఐక్య అరబ్ రిపబ్లిక్ శరణాగతిని ప్రసాదించింది.

నేటిధరలు

గుజ్జా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4941
హైద్రాబాదు, ఆగస్టు 18

120- రేర్లు. పల్లా ఒక్కంటికి		
దొడ్డుబియ్యం	55-0-0	56-0-0
నెంబర్లు కొ॥	57-0-0	59-0-0
సాంబర్లు కొ॥	65-0-0	69-0-0
మూకలు	35-0-0	40-0-0
వరంగల్ సా॥ పా॥	67-8-0	72-0-0
కందులు పెద్దవి		
కందులు చిన్నవి		
మినుములు	48-0-0	49-12-0
పెసగలు	47-8-0	48-9-0
శెల్లం	42-0-0	51-0-0
పెసర్లు		
శెల్లజొన్నలు	39-0-0	39-8-0
పచ్చజొన్నలు		38-0-0
మిరపకాయలు	137-0-0	192-0-0
పసుపు	55-0-0	57-0-0
పుల్లిగడ్డ కొ॥	16-0-0	21-0-0
చింతపండు కొ॥	48-0-0	55-0-0
నల్లపులువలు		
శెల్లపుప్పులు	100-0-0	115-0-0
సర్దలు		
లోధన్ శక్కర (సం॥18)		107-0-0
పెద్దకందిపప్పు	78-0-0	80-0-0
చిన్నకందిపప్పు	70-0-0	72-0-0
పెసగపప్పు	58-8-0	59-0-0
పెసరపప్పు	70-0-0	80-0-0
మినుపపప్పు	72-0-0	72-8-0
లంకసింది	62-0-0	62-8-0
ఆముదాలు	60-0-0	61-0-0
12 రేర్ల మణుగు		
అల్లం	8-0-0	9-0-0
యెల్లిగడ్డ	12-0-0	13-0-0
పల్కు మూవె		16-8-0
ఆలుగడ్డలు	5-2-0	5-2-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుటకు వచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్, ఫోన్. నెం. 4980
హైద్రాబాదు, ఆగస్టు 16

బంగారం		107-12-0
అశోక చీపులు		108-0-0
పవరను		70-0-0
వెండి తు. 100 కి.		182-0-0
చిల్లర తు.1 కి.		1-18-6

హరిజనులుగిరిజనుల సంక్షేమం

కేంద్ర సలహా సంస్థల పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 17

కేంద్ర హరిజన సంక్షేమ సలహా సంస్థను, కేంద్ర ఆదిమజాతులసంక్షేమ సలహాసంస్థను పునర్నిర్మిస్తూ భారత ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డుకులాల సంక్షేమాలకు సంబంధించిన అన్నివిషయాలను గురించి, ఆదిమజాతులప్రాంతాల అభివృద్ధిని గురించి ఈ సంస్థలు కేంద్ర ప్రభుత్వానికి సలహాలిస్తాయి. ఈ సలహా సంస్థలను 1958 లో నెలకొల్పారు.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు సంక్షేమ వ్యవహారాలు, ఆదిమజాతుల ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలలో పార్లమెంటు సభ్యులు, యితర ప్రజా సేవకులుకూడా పనిచేయడానికి పైసంస్థలు అవకాశాన్ని కలిగించాయి.

కేంద్ర హరిజన సంక్షేమ సలహా సంస్థలో పార్లమెంటు సభ్యులతోసహా మొత్తం 30 మంది సభ్యులున్నారు. ఈ ముప్పై మందిలోను 20 మంది షెడ్యూల్డు కులాలకు చెందినవారు. కేంద్ర ఆదిమజాతుల సంక్షేమ సలహా సంస్థలో 24 మంది సభ్యులున్నారు. ఈ రెండు సలహా సంస్థలకు కేంద్ర దేశీయ వ్యవహారాల మంత్రి అధ్యక్షులుగా పని చేస్తారు. ఈ సంస్థలు ప్రతి సంవత్సరం పునర్నిర్మించ బడుతాయి కేంద్ర దేశీయ వ్యవహారాల మంత్రి కొత్త సభ్యులను నామినేటు చేస్తారు.

1958 - 59 సంవత్సరానికి పునర్నిర్మించబడిన ఈ కేంద్ర సలహా సంస్థల సభ్యుల పేర్లు యీ దిగువను యివ్వబడ్డాయి:

కేంద్ర హరిజన సంక్షేమ సలహా సంస్థ ప్రతినిధులు

ఎం.ఆర్. కృష్ణ, రామేశ్వర్‌సాహు రాంధానిదాస్ ఎం.పి, కె.ఎల్.వాల్మీకి ఎం.పి, గంగాదేవి, స్వామిరామానంద శాస్త్రి, చంద్రావతి లఖన్‌పాల్, పి.ఎన్. రాజభోజ్, కర్నన్‌దాస్ పర్మార్, బి.కె. గయికవాడ్, ఎన్.ఆర్. మల్కాని, నారాయణ్ సదోవకర్ శిల్కర్ (బొంబాయి), ఎన్.సి.లస్కర్ వి. ఎదారన్, సహోదరబాయ్‌రాయ్. మోతీలాల్ మాలవీయా, ఎమ్. శివరాజ్, ఆర్.ఎస్. ఆరుముగమ్, ఎస్. ఎం. సిద్దయ్య, బి.సి.మల్లిక్, రాజకృష్ణ బోస్ (కటక్), ఓంకార్‌లాల్, వసుపతి మండల్, ఉపేంద్రనాథ్ బర్మన్, రేణుచక్రవర్తి, సాధురామ్, నావల్ ప్రభాకర్, వియోగిహరి (హరిజన సేవక్ సంఘం ఢిల్లీ), శ్రీ శంకర్‌చరణ్ (న్యూఢిల్లీ), శ్రీమతి సుచేతా కృపలాని.

కేంద్ర గిరిజన సంక్షేమ సలహా సంస్థ సభ్యులు

జయపాల్ సింగ్, అతుల్య ఘోష్, సుభోద్‌హన్సద, టి.సంగన్న, మాలతీ చౌధురి (ఒరిస్సా), శ్రీ ధరణిధర్ వసుమతారి, స్వామి సుదోహ బోధానంద (రామకృష్ణమిషన్ అధిపతి చిరపుంజి), డా॥ వెరియార్ ఎల్విన్ (ఆదిమజాతుల సలహాదారు, ఈశాన్య పరిహద్దు ఏజన్సీ- షిల్లాంగ్), బంగ్‌షీ శాకూర్, దిప్పాల సూరిదోర, వెన్నెల గంటి రాఘవయ్య, (న్యాయవాది ఆంధ్ర ప్రదేశ్, ఆదిమ జాతి సేవక్ సంఘం, నెల్లూరు), సి.ఎం.కేదారియ, లక్ష్మణ్ విదు వల్వి, ప్రొఫెసర్, ఎ ఆర్. వాడియా, మై.ఎం.మన్‌శ్నే (బొంబాయి,) ఆచార్య ఎస్. ఆర్ ఖిసే (బొంబాయి). దీన్ బంధు పర్మార్, భోగిలాల్ పాండ్య (రాజస్థాన్), ఎమ్.కె. జినచంద్రన్, కె. భారతి, ఎ.ఎ.డి. లూయిజ్, (ఎర్నాకులం) మామల్ నారాయణ్ సింగ్, ధర్మదేవ్ శాస్త్రి, (గౌరవఆర్గనైజింగ్ కార్యదర్శి, భారతీయ ఆదిమజాతి సేవక్ సంఘం, ఢిల్లీ)

టెండరు నోటీసు

పేగంపేట (పోలీసు లైన్స్) వద్ద రోస్‌బిల్డింగు మార్పులకు మరియు అధికముగా కట్టుటకుగాను బిల్డు టెండర్లు కోరబడుచున్నవి. ప్లానులు, టెండరు ఫారములు, నిబంధనలు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ఇండియన్ ఏర్‌లైన్స్ కార్పొరేషన్ హైద్రాబాదు వారినుండి పొందవచ్చును. టెండరు వింపు సమయమున టెండరుదారు రు. 800/- డిపాజిటుగా చెల్లించవలెను. టెండర్లు 1958 ఆగస్టు 27 వ తేదీ మధ్యాహ్నం 12-00 గంటలవరకు అందునట్లు పై కార్యాలయమునకు పంపవలెను. మరియు అదేరోజు సా॥ 3-00 గంటలకు సంబంధించిన కంట్రాక్టర్ల ముందు టెండర్లు తెరువబడును.

సెంట్రల్ రైల్వే టెండరు నోటీసు

దిగువ చూపబడిన పనులకుగాను నిర్ణీత ఫారములలో టెండర్లు 29-8-1958 మధ్యాహ్నం 13 గం॥ అందునట్లు పంపవలెను.

పనిపేరు	పనియొక్క అంచనా	కోరబడిన డిపాజిట్ పైకం
1. కేసముద్రం—మహబూబాబాద్ స్టేషనుమధ్య క్రాసింగ్ ఏర్పాట్లు	59,510/-	3,000/-
2. వరంగల్ & చింతలపల్లి స్టేషను మధ్య క్రాసింగ్ ఏర్పాట్లు	65,630/-	3,300/-

ఇతర వివరములు, టెండరు ఫారము ప్రతిది రు. 7/- చెల్లించిన డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్ బ్రాంచి) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారినుండి 28-8-1958 మధ్యాహ్నం 18 గంటల వరకు పొందవచ్చును.

నేటిరాత్రి నేటిరాత్రి
ఇంపైన సంగీతము సొంపైన నృత్యములుగల అద్భుత చిత్రం.
ఒ. పి. నయ్యర్ ఉత్తమ సంగీతముతో
మిత్ర ప్రొడక్షన్స్
"ఫాగున్"
తా॥ మధుబాల, భారత్‌భూషణ్, జీవన్, నిషీ, ధుమల్. కాము.
బహుమతిపొందిన సంగీత దర్శకుడు: ఒ. పి. నయ్యర్.
అశోక్ హైద్రాబాద్. లిబర్టి హైద్రాబాద్.
అశోక్‌లో మంగళ, బుధ, గురువారములు సా॥ 8-30 గం॥ ప్రత్యేక మ్యాటినీలు.
మనోహర్ - సికింద్రాబాద్.
Trupix

7 వ సంయుక్త వారము
రూప్‌కళా పిక్చర్స్
* పర్వరిష్ *
తా॥ రాజ్‌కపూర్, మాలాసిన్హా, నజీర్‌హుసేన్. లలితాపవార్,
ప్యాలెస్ హైద్రాబాద్. & కమల్ హైద్రాబాద్.
(Trupix) మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

అనుపమా ఫిల్మ్స్
"ఎమ్. ఎల్. ఎ." (తెలుగు)
సాగర్ టాకీస్- హైద్రాబాద్.
(Trupix) విజయా విడుదల.

ఆగస్టు 22 నుండి అద్భుతమైన విడుదల.
కుటుంబములకు సాటిలేని ఉత్తమ కథావస్తువు.
ప్రతివారు తప్పక చూడవలసిన చిత్రము.
శ్రీ ప్రొడక్షన్స్
మంచిమనసుకు మంచిరోజులు
[తెలుగు]

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రమణమూర్తి, రాజసులోచన, గిరిజ, వేణు.
ఒకేప్రాయం:
సాగర్ హైద్రాబాదు. రాజేశ్వర్ సికింద్రాబాదు.
మరియు: మార్కండేయ వరంగల్. మరియు రమేష్ నిజామాబాద్.
(CIMA) రాజశ్రీ పిక్చర్స్.

22-8-1928 శుక్రవారమునుండి గొప్ప విడుదల.

ఉత్తమ నటవర్గముతో, ఉత్తమ డైరెక్టరు తయారు.
బాంబే ఫిల్మ్స్ తీసిన అత్యుత్తమ చిత్రం
"యహూది"
తా॥ సొహరాబ్‌మోడి, దిలీప్‌కుమార్, మీనాకుమారి, నిగార్, నజీర్‌హుసేన్, అన్వర్. మినోముంతాజ్, హెలెన్, రక్కు మరియు కమలాలక్ష్మణ్.
-: ఒకేప్రాయం :-
జమ్‌ఖుద్ హైద్రాబాద్. రాయల్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాద్.
ప్రేక్షకులకు మనవి: పై 3 థియేటరులయందు శుక్ర, శని, ఆది 4 ఆటలు. 12-15, 3-15, 6-15, 9-30 గం॥
(Trupix) (శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల)

జాతీయ ఆచార్య పదవులకు నియమితులైనవారి పరిచయం

ప్రొఫెసర్ సత్యేంద్రనాథబోస్

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ప్రొఫెసర్ సత్యేంద్రనాథ బోస్, ఎఫ్. ఆర్. ఎస్. డి. ఎన్. సి. (అవరిస్ శాఖా కలకత్తా విశ్వ విద్యాలయం) శ్రీ సురేంద్రనాథబోస్ కుమారులు 1894లో జన్మించారు. కలకత్తాలో ప్రెసిడెన్సీ కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. తల్లి శ్రీమతి ఉపాబోస్. ఆయనకు ఇద్దరు కుమారులూ, అయిదుగురు కుమార్తెలూ ఉన్నారు. ఢాక్కా, కలకత్తా విశ్వ విద్యాలయాలలో 40 సంవత్సరాల పాటు భౌతిక విజ్ఞానం, గణితశాస్త్రాలలో అధ్యాపక, ఆచార్య పదవులను నిర్వహించారు. 1944వ సంవత్సరంలో భారత సైన్సు కాంగ్రెసు అధ్యక్షులు వంగీయ విజ్ఞాన పరిషత్తు అధ్యక్షులు, 1948 నుంచి 50 వరకూ భారత జాతీయ విజ్ఞాన సంస్థ అధ్యక్షులు. సైద్ధాంతిక భౌతిక విజ్ఞానంలో ఆయన పేరు గన్న పరిశోధకుడు. "వైట్ క్వాంటా హైపోథిసిస్ అన్న శీర్షికతో వ్యాసం ప్రచురించిన తరువాత ప్రొఫెసర్ బోస్‌కు ఐన్‌స్టయిన్‌తో సంబంధ మేర్పడింది- కైజర్-విల్ హెల్మ్ పరిశోధనాలయం లో ఆయన ఐన్ స్టైన్‌తో కలిసి పని చేశారు. ఆతరువాతి సంవత్సరాలలో ప్రొఫెసర్ బోస్ గురుత్వాకర్షణశక్తి విద్యుదయస్కాంత సిద్ధాంతం, క్వాంటం స్టాట్స్టిక్స్- వీటితాలూకు సూత్రాలలో "యూనిఫైడ్ థెయరీని కనిపెట్టారు. జర్మనీ ఫ్రాన్సు, బ్రిటను, సోవియట్ రష్యాలలో పరిశోధనాలయాలను సందర్శించారు. కొన్నింటిలో పనిచేశారు.

ఆయన రాజ్యసభ సభ్యుడు 1954 లో రాష్ట్రపతి ఆయనకు పద్మవిభూషణ బిరుదునిచ్చి సత్కరించారు. 1958 లో రాయల్ సొసైటీ ఫెల్లోగా ఎన్నుకోబడ్డారు. 1956 నుంచి ఆయన విశ్వభారతి విశ్వవిద్యాలయం ఉపకులపతిగా పనిచేస్తున్నారు.

డాక్టర్ కరియ మాణిక్యం శ్రీనివాసకృష్ణన్

1946లో "సర్" బిరుదం ప్రసాదించ బడింది. 1954లో రాష్ట్రపతి ఆయనకుపద్మభూషణబిరుదుఇచ్చారు- మద్రాసు విశ్వ విద్యాలయంలో డి. ఎస్. సి. పట్టంపొందారు. అలహాబాదు, ఢిల్లీ, లక్నో, కలకత్తా విశ్వవిద్యాలయాలు ఆయనకు గౌరవ డి. ఎస్. సి. పట్టాలనుబహూకరించాయి. జెనారస్ విశ్వవిద్యాలయం గౌరవ ఎల్. ఎల్. డి. పట్టాన్నిచ్చింది. 1940లో లండన్ రాయల్ సొసైటీ ఫెలో అయ్యారు. ఇంకా అనేక విదేశ విజ్ఞాన సంస్థలలో ఆయన ఫెలోగా ఉన్నారు- 1947 నుంచి న్యూఢిల్లీలోని జాతీయ భౌతిక విజ్ఞాన పరిశోధనాలయం డైరెక్టరుగా ఉంటున్నారు.

జననం 1988 డిసెంబరు 4 తల్లిపేరు లక్ష్మిఅమ్మాళ్, వాట్రాప్, శ్రీ విల్లిపుత్తూర్‌లలోని హిందూ ఉన్నత పాఠశాలలలోనూ. మధురై లోని అమెరికన్ కళాశాలలోనూ, మద్రాసు క్రిస్టియన్ కళాశాల కలకత్తా విశ్వ విద్యాలయ శాస్త్ర కళాశాలలోను విద్యాభ్యాసం చేశారు. మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో డిమాన్‌స్ట్రేటర్ గానూ, 1928 నుంచి 28 వరకూ "ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్సు" అన్న సంస్థలో సహాయ పరిశోధకుడుగానూ, 1928 నుంచి 33 వరకూ ఢాక్కా విశ్వవిద్యాలయంలో భౌతిక విజ్ఞానంలో రీడర్ గానూ పనిచేశారు. 1933 నుంచి 42 వరకూ మహేంద్రలాల్ సర్కార్ ప్రొఫెసరుగానూ, 1942 నుంచి 47 వరకూ అలహాబాద్ విశ్వవిద్యాలయంలో భౌతిక విజ్ఞానాచార్యుడుగానూ పనిచేశారు. 1953, 54 సంవత్సరాలలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ అన్న సంస్థకు అధ్యక్షులు. 1945, 46 లలో భారతజాతీయ విజ్ఞాన పరిషత్తుకు ఉపాధ్యక్షులు; 1945 నుంచి 49 వరకూ "ఇండియన్ ఎస్సోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్" అన్న సంస్థకు ఉపాధ్యక్షుడు. 1957, 58 సంవత్సరాలలో భారత లోహ విజ్ఞాన సంస్థకు అధ్యక్షులు. 1955 నుంచి పరమాణు విజ్ఞాన పరిశోధనా సంఘాధ్యక్షుడు. 1948 నుంచి పరమాణు విజ్ఞాన సంస్థ సభ్యులు, 1957 నుంచి విశ్వవిద్యాలయాల ఆర్థిక సహాయ సంస్థ సభ్యులు. 1942 నుంచి శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా సంఘం సభ్యులు 1956 నుంచి శాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా సంస్థ పాలక వర్గం సభ్యుడు. 1953 నుంచి ఇండియన్ రింగు పరిశోధనా సంఘ సభ్యుడు. అనేక వైజ్ఞానిక సంఘాల, పరిషత్తుల ఫెలోగా ఉన్నారు. 1955 లో ప్రపంచ వైజ్ఞానిక సమితి శాస్త్రసలహా సంఘాధ్యక్షులు. 1955 నుంచి వైజ్ఞానిక సంఘాలఅంతర్జాతీయసంస్థఉపాధ్యక్షులు. 1951 నుంచి 57 వరకూ అంతర్జాతీయ భౌతిక విజ్ఞాన సంస్థ ఉపాధ్యక్షుడు. 1955 నుంచి అంతర్జాతీయ భూభౌతిక సంవత్సర భారత జాతీయ సంఘం అధ్యక్షులు. వీరు అనేక అంతర్జాతీయ వైజ్ఞానిక మహాసభలలో భారత ప్రతినిధిగా పాల్గొన్నారు.

పంచదార ఉత్పత్తి ధరలు, ఎగుమతి

లోకసభలో సమాచార వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18

పంచదార ఉత్పత్తి ధరలు ఎగుమతులను గురించి, లోకసభలో కొందరు సభ్యులు వేసిన ప్రశ్నలకు ఆహార వ్యవసాయమంత్రి లిఖిత పూర్వకంగా జవాబిస్తూ 1955-56, 1956-57, 1957-58సంవత్సరాలలో వివిధ రాష్ట్రాలలో ఎంతెంత పంచదార ఉత్పత్తి అయింది ఇలా వివరించారు:

రాష్ట్రం	1955-56 గానుగాడిన చెరుకు	1955-56 ఉత్పత్తి అయిన పంచదార	1956-57 గానుగాడిన చెరుకు	1956-57 ఉత్పత్తి అయిన పంచదార	1957-58 గానుగాడిన చెరుకు	1957-58 ఉత్పత్తి అయిన పంచదార
1	2	3	4	5	6	7
				(అంకెల లక్షలు టన్నులలో)		
ఉత్తర ప్రదేశ్	101 37	9.89	111.52	10.80	94.85	9 42
బీహారు	32.69	3 19	33.27	3.12	27.70	2.75
బొంబాయి	16.73	1.95	20.70	2 40	28 57	3.20
ఆంధ్ర ప్రదేశ్	14.57	1.38	15.42	1.42	15.71	1.53
మద్రాసు	6.08	0.54	7.10	0.65	7.34	0.64
పంజాబు	4.26	0.38	6 40	0.58	8.74	0.82
మైసూరు	5 66	0.57	4.65	0.42	7.12	0.53
మధ్యప్రదేశ్	3.81	0.36	5.02	0.49	3.47	0.34
రాజస్థాన్	1.45	0.14	1.85	0.18	1 52	0.14
పశ్చిమ బెంగాల్	0.66	0.10	0.93	0.08	0.59	0.06
కేరళ	0.57	0.08	1.34	0 12	1.01	0.08
ఒరిస్సా	0.44	0.04	0.44	0.08	0.42	0.04

1958 వ సంవత్సరపు పంచదార ఎగుమతి అభివృద్ధి అర్డినెన్సును జారీ చేసినది లగాయతు 1958జులై మాసాంతంవరకుమలయా, సూడాన్, పెర్షియా సింధుశాఖ రేవులకు ఎగుమతి నిమిత్తం 17,000 టన్నుల పంచదార విక్రయించబడిందని సర్వశ్రీ అస్సార్, మోహన్ స్వరూప్, బ్రిజ్‌రాజ్‌సింగ్, డాక్టరు రామ్‌సుభాగ్ సింగుల ప్రశ్నలకు జవాబుగా ఆహారమంత్రి తెలియచేశారు.

ఉత్తరప్రదేశ్ ఉత్తరబీహారులోని ఫ్యాక్టరీలలో తయారయే పంచదారను జులై 30వ తేదీనుంచి ఫ్యాక్టరీల వద్ద మణుగు 36రూపాయలకు అమ్మాలనీ, పంజాబ్‌లోని ఫ్యాక్టరీల్లో తయారయే పంచదారను ఫ్యాక్టరీలకు మణుగు 36.50 రూపాయలకు అమ్మాలనీ, ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ త్యాగీ శ్రీ బ్రిజ్ రాజ్ సింగ్‌లు వేసిన మరో ప్రశ్నకు ఆయన జవాబిచ్చారు. చిల్లర మార్కెట్లలో ధరల పెరుగుదలగూర్చి ప్రస్తావిస్తూ, దేశంలోని వివిధ ప్రాంతాలలో పంచదార వెల నూటికి 2వంతులు మొదలు 7 వంతులవరకు పెరిగిందనీ, అయితే ధరలు ఇటీవల తగ్గుముఖం పట్టాయనీ, ఆయన వివరించారు.

గిడ్డంగి నిర్మాణ సంస్థలు

బొంబాయి, మైసూరు, మద్రాసు, బీహారు, పశ్చిమబెంగాలు, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో గిడ్డంగి నిర్మాణసంస్థలు ఏర్పాటు చేయబడ్డాయని ఆహార వ్యవసాయ మంత్రి లోక్‌సభలో శ్రీఅనిరుద్ సింహా ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ తెలియచేశారు.

కేంద్ర గిడ్డంగి నిర్మాణసంస్థ ఆధ్వర్యాన యీ కింది స్థలాలలో 9 గిడ్డంగులు ఏర్పాటు చేయబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్ - వరంగల్లు, బొంబాయి, అమరావతి, గోండియా, సాంగ్లీ, మైసూరు-దేవన్‌గిరి, గిడగ్, ఒరిస్సా-బర్‌గడ్, పంజాబు-మోగా, ఉత్తరప్రదేశ్-చందౌసీ.

1958 జూన్ 30వ తేదివరకు గిడ్డంగులలో నిల్వచేసిన ఆయా ధాన్యాల మొత్తాలివి. గోధుమ 76513.45 మణుగులు, బియ్యం 7809 20 మణుగులు, జొన్నలు 3753.99 మణుగులు, వరి 1625.04 మణుగులూ, మొక్కజొన్న 654 24 మణుగులు.

త్యాగీ కమిటీ ప్రశ్నావళి

న్యూఢిల్లీ, ఆగస్టు 18

ప్రత్యక్ష పన్నుల విచారణ సంఘం ప్రజలకు, ప్రభుత్వశాఖల ఉద్యోగులకు జారీ చేయనున్న ప్రశ్నావళి ముసాయిదాను ఆ సంఘం ఖరారుచేసింది. ఈ ప్రశ్నావళి యిప్పుడు అచ్చులోఉన్నది. ఇది త్వరలోనే వివిధ వాణిజ్య మండళ్లకు, వర్తకసంఘాలకు, పార్లమెంటు సభ్యులకు, శాసనసభ్యులు, ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు, దీనికి సంబంధించిన యితర సంస్థలకు, విడి వ్యక్తులకు పంపబడగలదు.

ఈ ప్రశ్నావళికి సమాధానాలు 1958 అక్టోబరు 31వ తేదిలోగా ఈ సంఘం కార్యదర్శికి చేరేట్లు పంపాలి. వివిధ వాణిజ్యమండళ్లు, వర్తక సంస్థల వద్దనుంచి ఈ సంఘానికి వందకుపైగా చేరిన విజ్ఞప్తులు పరిశీలించి ఈ ప్రశ్నావళిని తయారుచేశారు.

ఈ సంఘం 1958 ఆగస్టు 11వతేది నుంచి ఆగస్టు 11 వరకూ సమావేశమైంది. ఈసంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ మహావీర్ త్యాగి ఈసంఘం సమావేశాలకు అధ్యక్షత వహించారు.

న్యూఢిల్లీకి వార్షిక సమావేశాల సందర్భంలో వచ్చిన ఆదాయపు పన్ను శాఖ కమిషనర్లను, ఆదాయపు పన్ను విచారణశాఖ డైరెక్టర్లను, ఈ సంఘం సభ్యులు కలుసుకున్నారు, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయిని కూడా వీరు కలుసుకున్నారు.

బొంబాయిలోని ఆదాయపు పన్ను శాఖ నిర్వహణను గురించి పరిశీలనలు జరపడానికి ఈ సంఘంవారు వచ్చేనెల మధ్యలో బొంబాయి వెడతారు. ఆ తర్వాత నాగపూర్ వెళ్ళి ఆదాయపు పన్ను ఉద్యోగుల శిక్షణ కేంద్రాన్ని దర్శిస్తారు.

రోడ్డు ప్రమాదాలు

[మొదటిపేజి తరువాయి]

సింగరాయ కొండ- పాశాల రోడ్డును అభివృద్ధిపరచి నిర్వహించేందుకు సెంట్రల్ ఎక్సయిజుశాఖ అధీనం చేయాలన్న ప్రతిపాదన ఇంకా నెల్లూరు జిల్లాలోర్డు, నెల్లూరుహైవేస్ డివిజనల్ ఇంజనీర్ల పరిశీలనలో ఉందని ఒకప్రశ్నకు ప్లానింగ్‌మంత్రి శ్రీ వి- వి- రాజు జవాబుచెప్పారు.

వ్యవసాయమంత్రి శ్రీ పి-తిమ్మారెడ్డి ఒకప్రశ్నకు సమాధాన మిస్తూ 57-58లో వసవాసీ డైరీఫారం నుండి ఆదోనికి టోల్డుమిల్కు సప్లయి చేయడానికి ప్రభుత్వం అనుమతించిందనీ దానిధర పాను 3 అణాలు ఉందనీ యీసప్లయివల్ల రు- 150లు లాభించిందనీ తెలిపారు. ఈ ఫారంవారు రు- 500 చొప్పున 55- 56 లో 50 ఆవుల్ని కొన్నవిషయమై జరిగిన విచారణ నివేదిక వెల్లడిస్తారా అన్నప్రశ్నకాయన అదిరహస్యవిచారణ కావున వెల్లడించ బడదనీ నివేదిక పరిశీలన తర్వాత ప్రభుత్వం గైకొనదలిచిన చర్యమాత్రం తెలుపబడుతుందనీ అన్నారు.

అసఫియా స్టేట్ కేంద్ర గ్రంథాలయాన్ని నిర్వహించడానికి ఏటారు-188500 ఖర్చవుతున్నదని విద్యామంత్రి శ్రీ ఎస్- బి- పి- పట్టాభి రామారావు ఒకప్రశ్నకు జవాబు ఇచ్చారు.

ఈ గ్రంథాలయం (హైదరాబాద్) లో 6022 తెలుగుగ్రంథాలు, 35338 ఇంగ్లీషు గ్రంథాలు, 23957 ఉర్దూ గ్రంథాలు, 1765 సంస్కృత గ్రంథాలూ ఉన్నాయని ఆయన వెల్లడి చేశారు-

లైబ్రరీల రిజిస్ట్రేషన్ రుసుమును రు-5కు ఉగ్గించాలని ప్రభుత్వం తలపోయడంలేదనీ ఏదయినా ప్రత్యేక దరఖాస్తుల్ వచ్చినప్పుడు వాటి బాగోగులపై నిర్ణయం గైకొనబడుతుందనీ మరో అనుబంధ ప్రశ్నకు విద్యామంత్రి జవాబిచ్చారు-

పొన్నూరు, నిడుబ్రోలు పంచాయతీల్నికలిపి ఒక మున్సిపాల్టీగా యేర్పాటుచేయాలన్న తలంపు ప్రభుత్వానికి ప్రస్తుతం లేదని అలాంటి ప్రతిపాదన రాలేదని స్థానిక సంస్థల మంత్రి శ్రీ డి- సంజీవయ్య తెలిపారు. (ఎ-ఎన్-ఎస్-)

ప్రణాళికారంగంలో అనతికాలంలో మనరాష్ట్రానిదే అగ్రస్థానం

అవుతుందని ముఖ్యమంత్రి ఆశాభావం

హైదరాబాద్, ఆగస్టు 18

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రేడియో లో ప్రసంగిస్తూ యిలా పేర్కొన్నారు:

"కాలం విమానంలా దూసుకొని పోతున్న రోజులివి. ఇన్నేళ్ల క్రిందటి స్వాతంత్ర్య దినోత్సవం. నవభరతుడు పదకొండేళ్ళు నిండి పన్నెండేళ్ళ బాలకుమారుడయ్యాడు. దాదాపు నలభయి కోట్ల ప్రజల గుండెలును జయఘంటలై మోగి మారు మోగుతున్న పండగ రోజు ఈనాడు.

మన దేశానికి స్వరాజ్యం వచ్చిన శుభముహూర్తం విశ్వచరిత్రకే ముఖ్యముగా గోచరిస్తుంది. రెండవ ప్రపంచ సంగ్రామం అస్తమించి, విజ్ఞాన శాస్త్ర రంగంలో నవోదయం ఉషఃకాంతులను వెదజల్లిన యుగ సంధ్యలో నవ భారతం, స్వతంత్రభారతం తన జ్యోతిర్నేత్రాలను తెరచింది.

అంతర్జాతీయ రంగం

అంతర్జాతీయరంగంలో జరిగినవేవో కొన్ని సంఘటనలకు, మన స్వరాజ్య ప్రాప్తికి చారిత్రకంగా ఏదో ముడిపెట్టుతున్నానని అనుకోవద్దు. భౌగోళికంగా భారతదేశం ప్రపంచంలో ఒక భాగం. అలాగే ప్రపంచ గమనానికి భారతదేశస్థితిగతులకులంకెలేకపోలేదు ప్రాచ్య పాశ్చాత్య రాజ్యాలు మొదటి ప్రపంచ సంగ్రామంనుంచి అవలంబించిన మనస్తత్వఫలితమే అనగా వైఫల్యమే రెండవ ప్రపంచ సంగ్రామానికి సిగ్నల్ నిచ్చింది ఇటు మనుషుల మనస్తత్వం రాజకీయ రంగంలో కల్లోలాను తెచ్చిపెట్టితే, అటు ప్రకృతి రంగంలో విజ్ఞానశాస్త్రం ఘనవిజయాలను సాధించింది. అపూర్వమైనశక్తి సంపదలు మానవుడికి లభించనున్నాయి. కాని వీటిని మానవజాతి శ్రేయస్సుకు సరిగా పూనుకొనటం ఎలా? ప్రాచ్య పాశ్చాత్య రాజ్యాల మనస్తత్వం ఈ ప్రశ్నను పరిష్కరించలేకపోతోంది. ఇట్టి సంగిగ్ధసమయంలో భారతదేశం తలెత్తింది. శతాబ్దాలుగా అనేక విధాల కృశించి పోయినదేశం దారిద్ర్యం, అనారోగ్యం, ఋణాలు, అవిద్య ఎన్నో దేశాన్ని పీల్చిపిప్పి చేసినాయి. కాని దేశపు లోపలితేజస్సు, భావనాశక్తి, సత్య-గ్రహణ అవిరవ్వంతకూడా తీరుపోలేదు. అందుకే స్వరాజ్యం వచ్చినప్పటినుంచి వివేక విజ్ఞాన భరితమైన భారతవాణి అమరవాణిలా ప్రాచ్య పాశ్చాత్యదేశాలన్నిటిలో ప్రతిధ్వనిస్తోంది.

చారిత్రక ధర్మం

ఎట్టిమనస్తత్వాన్ని అలవరచుకుంటే విజ్ఞాన శాస్త్రం బహిర్గతం చేస్తున్న అపూర్వ ప్రకృతిశక్తులనుమానవకల్యాణానికి జోడించుకోవచ్చునో తెలియజేయవలసిన చారిత్రక ధర్మం భారతదేశానిదిలాగా తోస్తోంది. అది నుంచి ప్రపంచ ప్రజల చరిత్రలో భారతీయుల ఆత్మకథ ఇట్టిదిలాగానే తోస్తుంది. ప్రకృతి శక్తుల భోగ భాగ్యాల కోసం కత్తులు దూసుకోటం కాదు; మానవ కర్తవ్యం. వాటిని ఉత్తమ సంస్కృతికి పోషకంగా వళవరచుకొని సర్వజనుల శ్రేయస్సుకు వినియోగించాలి అనే ధర్మాన్ని అనుసరించి ప్రబోధించటమే భారతదేశపు ప్రత్యేక కర్తవ్యంగాకనబడుతుంది. భోగభాగ్యాలు, సుఖవిలాసాలు...వీటితో తృప్తిపడేదేశం కాదిది. వీటికి, వీటి వికృత ప్రభావాలకు లోనవనీయకుండా మానవుడిని పైకెత్తి, ప్రకృతికి నేతగా, అధిపతిగా ఒకానొక ధర్మ సంస్థావకునిగానిలబెట్టేదేశంఇది. మనచరిత్రను పరిశీలిస్తే, దేశనిజతత్వం ఇదే అనే నిజం ఉద్ధతి పతనాలలోంచి మెరుస్తూ గోచరిస్తుంది. అటువంటప్పుడు చిత్రవధవరకూ వెళ్లితలలు వేస్తున్న అంతర్జాతీయ రంగంలో మనదేశపు చారిత్రక ధర్మాన్ని క్లుప్తంగా పరిశీలించాం.

మన దేశంలోని పరిస్థితి

మరి మనదేశంలోని సంగతిఏమిటి? శతాబ్దాల దాస్యం, దారిద్ర్యం తర్వాత, స్వరాజ్యంవచ్చి పదేళ్ళుపైగా అయింది. తుపానుకు ఇల్లు, వాకిలి, పంట, పైరు, గొడ్డు, మేక అన్నీ ఎక్కడికక్కడ చెల్లాచెదరైనట్టుగా ఉన్నది దేశం. దేశమన్నప్పుడు ఒక విషయం గుర్తుంచుకుందాం. పాశ్చాత్య దేశాల్లాంటివి సుమారు పదిదేశాలపరిమాణం కలట్టిది మనదేశం. విభజన తర్వాత కూడా జనాభాదృష్ట్యాకూడా ఇంతే. దీనినిబట్టి కర్తవ్యం ఎంత గురుతరమైనట్టిదో సరిగ్గా గ్రహించటానికి వీలవుతుంది.

మళ్ళీదేశాన్ని అన్నిరంగాల్లోపునాదులనుంచి నిర్మించుకొని రావాలి. పిల్ల వేరుల దగ్గరనుంచీ శ్రద్ధతీసుకుంటూ పెంచితేనే, ఈ కల్పవృక్షం మళ్ళీ అమృతఫలాలా నిస్తుంది. కఠోరమైన దారిద్ర్యం విస్తారమైన అనారోగ్యం, పేరుకు పోయిన అవిద్య వీటన్నిటిని తొలగించి దేశాన్ని జవసత్త్వాలతో సరి సంపదలతో విద్యాసంస్కృతులతో కళకళలాడేట్టు చేయాలి. పొలాల్లోంచి కర్మాగారాల్లోంచి గనుల్లోంచి సిరిసంపదలను సృష్టిచేయాలి. యావన్మంది ప్రజల వికాసానికి అవి తోడ్పడాలి.

అందుకే రాజకీయంగా ప్రజాస్వామ్యాన్ని ఆర్థికంగా సోషలిజాన్ని ఎంచుకున్నాం. వీవో కేవలసిద్ధాంతరాద్ధాంతాలుగా కాదు సువిశాలమైన దృక్పథాలుగా అవలంబించాం.

స్వాతంత్ర్య సార్థక్యం

ఇన్ని శతాబ్దాల తర్వాత వచ్చిన స్వాతంత్ర్యం ఏ ఒక నియంతయొక్క, లేక వర్గంయొక్క నిరంకుశత్వంగానో భ్రష్టమవకూడదు. కాబట్టే రాజకీయంగా ప్రజాస్వామ్యంఅవసరం. శతాబ్దాలుగా అనేకులు అనేకవిధాలదోచుకొని పోయినప్పటికీ ఇంకా నిజానికి దేశ సంపద అక్షయంగానే ఉన్నది. ఈ సంపదను ఏ కొందరు రాజకీయ రాద్ధాంత సిద్ధాంతులో తమ ప్రాబల్య విస్తరణకు ముడిపదార్థంగా దుర్వినియోగం చేయకుండా వుండేట్టు ప్రజాస్వామ్యం కాపాడుతుంది.

దేశసంపద వినియోగం

ఇక ఈ సంపదను ఎవరూ వైయక్తిక విలాసాలకు వినియోగించుకొని, ఆ విధంగా తమకు, అందరకూ ఆర్థిక సంక్షోభం కలిగించకుండా వుండేందుకై సోషలిస్టు దృక్పథాన్ని అవలంబించాం, స్వతంత్ర భారతదేశ ప్రజలు ఈ ఆదర్శాలతో తమ దేశాన్ని ఇన్నాళ్ళకు పునర్నిర్మించుకుంటున్నారు. ప్రతి వ్యక్తి సంపూర్ణంగా వికసించేట్టుగా ఆర్థిక రాజకీయ రంగాలను రూపొందించుకోవాలి. మనకుముఖ్యం మనుష్యుడు, మనుష్యుని తర్వాతే మిగతావి, ఏదో ఒక విధంగా, దారిద్ర్యంతోనో, పంచభక్ష్య పరమాన్నాలతోనో జీవించే మనుష్యుడుగా కాదు. ఈ భూమిపై సత్యాన్ని, శాంతిని సంస్కృతిని, ఉత్తమ ధర్మాన్ని నెలకొల్పగలిగే మనిషే మనిషి. ఎవరో కొందరి పిడివాదాలు కాదు కావలసింది. ప్రతి వ్యక్తి జీవితతత్వాన్ని తెలుసుకొని, అలా తన వికాసానికి, ఇతరుల వికాసానికి తోడ్పడేట్టు జీవించాలి, అటువంటి శోభామయ జీవిత జ్యోతికి నిజానికి ఈ ప్రకృతి వనములే ప్రమిదె, దీపపు వత్తీనూ, ముఖ్యం దీపం. కాంతిని వెదజల్లటానికే ప్రమిదే, వత్తీ, ఇలా ఒక మహోజ్వల ఆదర్శాన్ని, సంస్కృతిని దైనందిన జీవితంలో నిత్యానుభవంగా పరిణమింపజేయటానికి ప్రకృతి శక్తులను వినియోగించాలి.

స్వరాజ్యం వచ్చాక ప్రజాస్వామ్య ధర్మాన్ని అనుసరించి రాజ్యాంగాన్ని తయారు చేసుకున్నాం. ఒకే రాజనీతి దేశమంతటా సుస్థిరమవటం మన దేశ చరిత్రలో ఇదే మొదటిసారి అనవచ్చును. పైన రాజధాని ఢిల్లీలో పార్లమెంటు, రాష్ట్రాల్లో శాసన సభలను ఏర్పరచుకున్నాం. ప్రజా ప్రతినిధులు రాజ్యాంగాని కనుగుణంగా దేశ పునర్నిర్మాణానికి పథకాలను రూపొందిస్తున్నారు. ప్రణాళికలద్వారా యావత్తు దేశ పురోభివృద్ధిని సాధిస్తున్నాం. ఈ నవీన విజ్ఞాన శాస్త్ర యుగంలో ఆర్థికాభ్యుదయ మనేది కేవల వ్యక్తులకు మించినట్టిదే. అలాగే సాంఘిక దృక్పథంలో వస్తున్న మార్పులబట్టికూడా సంఘపు ఆర్థిక పరిస్థితులు కేవలం కొలచిమంది వ్యక్తులపై ఆధారపడి ఉండటానికి వీలు లేదు.

చారిత్రక పరిణామం

శాబట్టే కేవలం ఏవో శిస్తులుమాత్రమే వసూలుచేసే ప్రభుత్వం నేడు ఆర్థిక వ్యవస్థానిర్మాతగా పరిణమించింది. ఇది చారిత్రకమైన పరిణామం. ప్రజాశ్రేయస్సుకు దోహదపడే పరిణామమే. తత్ఫలితంగా మనం మొదటి ప్రణాళికను తయారుచేసుకున్నాం. ఎన్నో అవరోధాలున్నప్పటికీ, ప్రణాళికను జయప్రదం చేసుకున్నాం. మొదటి ప్రణాళిక సమయములో తెలంగాణా, ఆంధ్రాలు విడివిడిగా ఉన్నాయి, నిజానికి మనదికొన్ని దేశాలభూఖండంలాంటిది. వివిధ భాషలప్రజలున్నారు. ప్రజాస్వామంలో ప్రజలకందుబాటులో ఉండాలి పరిపాలనాయంత్రం, అందుకని భాషా రాష్ట్రాలను ఏర్పరచుకున్నాం. ఈ సందర్భంలో ఆంధ్రులు అగ్రగాములయ్యారు. స్వరాజ్యంలో తొలిసారిగా స్వరాష్ట్రాన్ని ఏర్పరచుకున్నాం. తత్ఫలితంగా ఇతరభాషారాష్ట్రాలు ఏర్పడినాయి. తెలంగాణ ఆంధ్రవకమైనయ్ ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. కొత్తరాష్ట్రాల ఏర్పాటు, రెండవప్రణాళిక రచన ఇంచుమించు ఒకేసమయంలో జరిగినయ్. ఈ ఏర్పాటు ప్రణాళికలకు కూడా దోహదపడుతుంది. ముక్కోటి ఆంధ్రులు ఒకే ఒక సమగ్రపథకాన్ని రాష్ట్రాభివృద్ధికి రూపొందించుకొనగలిగారు. రెండవ ప్రణాళిక ఊహాసగపాలుగడచింది.

ప్రజలు సాధించినది

స్వాతంత్ర్యంవచ్చిన పది, పదకొండేళ్ళలో అటు రాజకీయ రంగంలో నెలకొల్పుకొన్న ఉత్తమ ప్రజాస్వామ్య వ్యవస్థను, ఇటు ఆర్థిక రంగంలో అవలంబిస్తున్న ప్రణాళికలను దృష్టిలోకి తెచ్చుకుంటే, మన ప్రజలు ఎలాంటి అద్వితీయ ఘన విజయాలను సాధించారో ఎంతవేగంగా పురోగమిస్తున్నారో తెలుసుకోవచ్చు. మనం వెళ్ళుతున్నవేగం కొంతమందికి తృప్తికరంగా లేకపోవచ్చు. బుద్ధి నిశ్చయించుకొన్న భావం క్రియారూపం తాల్చడానికి కొంతకాలం పట్టుతుంది. అందులోనూ దేశవుమొత్తం పురోగమనాన్ని ఎంచిలెక్కించాలంటే అందుకు వైయక్తికమయిన ఉద్రేకంకాదు శ్వాసు. చరిత్ర యితర దేశాలతో పోల్చి చూసుకోవాలి. రాజకీయస్థిరత్వము, ఆర్థిక సౌష్టవం నిర్మాణాత్మక కృషి, శాంతి, సంస్కృతి వీటినిప్రమాణాలుగా పెట్టుకొని పోల్చాలి. అప్పుడు జయపథాక మనప్రజలదేఅన్నవిషయంలో అనుమానంఉండదు. అయితే ఇంకా ఇంకా వేగంగా సాగిపోవాలి. కాని చేసిన కృషిని కించపరచుకొనడం ద్వారా కాదు. ఇంతచెయ్యగలిగాము కదా, అనే ఆత్మ-విశ్వాసాన్ని వాస్తవ దృక్పథాన్ని అలవరచుకొని ఇంకా ఎంతో చెయ్యగలం అనే ధీమాతో చెయ్యాలి అనే పట్టుదలతో వడివడిగా సాగిపోవాలి.

మన ప్రాజక్టులు

స్వరాజ్యం వచ్చిన యీ పది పదకొండేళ్ళలో ఎన్నో ప్రాజక్టులను నిర్మిస్తున్నాం. చేసేకృషి యీనాటిది. కాని వాటి ప్రభావం తరతరాలది. దామోదరలోయభాక్రానంగల్ హీరాకుడ్, భవానీ, తుంగభద్ర, నాగార్జునసాగర్ ప్రాజెక్టులు వివిధపరిశోధనాలయాలు, భారీ ఫ్యాక్టరీలు, పెనిసిలిన్ ఉత్పత్తి కేంద్రం, నౌకా వైమానిక పరిశ్రమలు, రైలు ఇంజన్ల నిర్మాణం గనులు ఇవన్నీ దేశఆర్థిక వ్యవస్థకు చెక్కుచెదరని ఉక్కుస్తంభాల్లాంటివి. ఈ కార్య రంగాల్లో నేటితరపువారు పడుతున్న శ్రమ, దేశ నిర్మాణానికి నేటివారు ఇస్తున్న విరాళాలు వారి వారసుల పెన్నిధిఅన్నమాట. ఏటేటా స్కూళ్లసంఖ్య పెరిగిపోతోంది. వైద్య కళాశాలలు, వైద్యాలయాలు నిర్మింపబడుతున్నవి. పల్లెసీమలంతా మహా సందడిగాఉంది. ఒక పల్లెలో ఒక పాఠశాల లేచిందంటే, అది చిన్న విషయం కాదు. చీకట్లో దీపంలాంటిది. నేడు ఎమనంచేసే పనులు చిన్నవిగా గోచరించవచ్చు. విత్తుచిన్నదే. నలు సే. అందులోనుంచే మహావృక్షం లేస్తుంది.

కాలవలద్వారా నీటిని ప్రవహింపజేసినట్లు, ప్రణాళికల ద్వారా ప్రజలు తమశక్తి సంపదలను క్రమపద్ధతిన పునర్నిర్మాణానికి సరిగా వినియోగించుకోగలుగుతున్నారు. అంతర్జాతీయ రంగంలో మన దేశానికి విశిష్టస్థానం ఎందుమూలంగా యేర్పడిందో వివరించాను. ఆయుధబలంబట్టి కూటాలబట్టి కాదు. ఉత్తమమయిన మనస్తత్వానికి మన దేశం పెట్టింది పేరుగా ఉండటంవల్లనే అతిరథులు, మహారథులు కూడా మనవైపు మొగ్గుతున్నారు.

ఏది మనకు ఆదర్శం?

ఇవ్వాళ మన మహాదేశపు పుట్టిన రోజు పండుగయిన ఇవ్వాళ నేను ఈ విషయం గురించే పొక్కిచెప్పాలనుకున్నాను కట్టడాలు ప్రాజెక్టులు కర్మాగారాలు ఎన్నో నిర్మించాం...ఎన్నో నిర్మిస్తాం. ఎవ